# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 208 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | సోమవారం 20 అక్టోబర్ 2025



పాఠకులకు
ప్రకటనకర్తలకు
ఏజెంట్లకు
దీపావళి
శుభాకాంక్షలు



నేడు దీపావళి సందర్భంగా
పత్రిక కార్యాలయానికి
సెలవు. కావున
రేపు మంగళవారం
పత్రిక వెలువడదు.
పునర్దర్శనం బుధవారం


## ఏపీని ఏఐకి చిరునామాగా
# మారుద్దాం



- విశాఖలో నిర్వహించే సీఐఐ సదస్సులో పెట్టుబడులే కాదు పాలసీ మేకింగ్‌పైనా చర్చ
- సదస్సు నిర్వహణపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలి
- పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలి

**అమరావతి**

విశాఖలో వచ్చే నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పై కూడా చర్చ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం - మిగతా3లో



## లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధం..
# ఎక్కడికి రమ్మన్నా వస్తా

**‘బాబు చేసిన కల్తీని వైఎస్సార్‌సీపీపై రుద్దే యత్నం చేస్తున్నారు**

**ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవిఆర్‌ఎస్ కాల్స్ ను నకిలీ మద్యం కోసం టీడీపీ వాడుతుంది. నకిలీ మద్యం ఎక్కడ తయారయింది ఎక్కడకు సరఫరా అయిందో ఎందుకు ఎంక్వరీ చేయడం లేదు.**

**హైదరాబాద్**

నకిలీ మద్యం, నకిలీ సారాలో చంద్రబాబు సర్కార్ మునిగిపోయిందని విమర్శించారు వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్. ఫేక్ ప్రభుత్వం,. ఫేక్ బాబు, ఫేక్ లోకేష్.. కట్టు కథలు, పచ్చి అబద్ధాలు ఇవే టీడీపీ ప్రభుత్వం చేస్తుందని ధ్వజమెత్తారు.

ఆదివారం, అక్టోబర్ 19వ తేదీ హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన జోగి రమేష్.. చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ‘బాబు చేసిన కల్తీని వైఎస్సార్‌సీపీపై రుద్దే యత్నం - మిగతా3లో

## ఎంఐఎం తొలి జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు చాన్స్



- బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎంఐఎం తొలి జాబితా విడుదల
- మొత్తం 25 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించిన పార్టీ
- జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు టికెట్లు కేటాయింపు
- ధాకా నుంచి రాణా రంజిత్ సింగ్, సికంద్రా నుంచి మనోజ్ కుమార్ దాస్ పోటీ
- ఆజాద్ సమాజ్ పార్టీ, జనతా పార్టీలతో కలిసి కూటమిగా బరిలోకి
- నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా జరగనున్న పోలింగ్



## చంద్రుడిపై వాతావరణంపై
# సూర్యుడి ప్రభావం!

- ఇస్రోకు కీలక సమాచారం పంపిన చంద్రయాన్-2!
- చంద్రుని ఎక్సోస్పియర్, వాతావరణం, ఉపరితలంపై అంతరిక్ష వాతావరణం ప్రభావాన్ని అర్థం చేసుకునేందుకు ఈ సమాచారం సహాయపడుతుంది
- ఇస్రోకు చెందిన చంద్రయాన్-2 లూనార్ ఆర్బిటర్ అంతరిక్ష శాస్త్ర రంగంలో తొలిసారిగా ఈ సమాచారాన్ని సేకరించినట్లుగా వెల్లడి

## మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు



- అవకతవకలతో కూడిన ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లకు అవమానకరం
- నకిలీలను గుర్తించేందుకు ఓటర్ లిస్ట్‌లను పరిశీలించాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- “ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోంది
- రానున్న ఎన్నికల కోసం రాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని తెలిసింది

## జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరం

**సూపర్ జీఎస్టీతో దేశంలో పెరిగిన వస్తువుల అమ్మకాలు**

**అవగాహనలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించిన మంత్రి కొలుసు పార్థసారథి**



**ఏలూరు/నూజివీడు**

జీఎస్టీ సంస్కరణలు కారణంగా మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర గహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ’సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ’ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నూజివీడు పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో పెద్ద ఎత్తున జరిగిన బైక్ ర్యాలీ లో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా బైక్ ని నడుపుతూ ప్రజలను మరింత ఉత్సాహ పరిచారు. బైక్ ర్యాలీ నూజివీడు జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి టర్నింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున సాగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ్యలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రజలకు మేలు జరిగేలా, ప్రజల జీవనవిధానం మెరుగుపడి, ఆర్థికంగా అభివద్ధితో సంతోషంగా ఉండాలన్నది ఆశయంతో జీఎస్టీ స్లాబులను - మిగతా3లో



## తమిళనాడులో కొత్త రాజకీయ పార్టీ

- ఈసీకి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు
- తమిళనాడులో కొత్తగా ఏర్పాటైన రాజకీయ పార్టీ
- రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని హైకోర్టులో పిటిషన్
- 2026 ఎన్నికల్లోపు ఉమ్మడి గుర్తు కోసమే ఈ ప్రయత్నం
- విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు
- ఆరు వారాల్లోగా వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఈసీకి స్పష్టం
- తమిళనాడు సీఈఓ నుంచి నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్న ఈసీ

## అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే
# డామినేషన్

- ఏపీ కోసం ఎన్‌ఆర్‌ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి
- మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి
- చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్‌ఆర్‌ఐలు అండగా నిలిచారు
- ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్



**ఆస్ట్రేలియా**

ఆంధ్రప్రదేశ్ కోసం ఎన్‌ఆర్‌ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్ లో ఏపీ ఎన్ఆర్ టి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏ దేశానికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఈ ప్రపంచంలో తెలుగు వాళ్ళు లేని దేశం ఏదీ లేదు. అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్. నేను ఎయిర్ పోర్ట్ దగ్గర నుంచి చూస్తున్నాను. ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా ఒక ఆఫీసర్ ను ఇవ్వడం జరిగింది. మా ప్రధాని గారికి కూడా ఇంతగా స్వాగతం ఉండదని అతను అంటున్నాడు. మీ జోషే వేరు. మీ మాస్ జాతర సూపర్. తెలుగుజాతికి గుర్తింపు తీసుకువచ్చిన - మిగతా3లో

# తమిళనాడులో కొత్త రాజకీయ పార్టీ


తమిళనాడులో కొత్తగా ఏర్పాటైన ఒక రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఢిల్లీ హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీఐ) ఆదేశించింది. సభ్యుల వెరిఫికేషన్ ప్రక్రియను ఆరు వారాల్లోగా పూర్తి చేసి, రిజిస్ట్రేషన్‌పై తదుపరి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ఆదేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వివరాల్లోకి వెళితే, తమిళనాడులోని కోయంబత్తూరులో ఈ ఏడాది ఏప్రిల్ 9న 'పార్టీ ఫర్ ది రైట్స్ ఆఫ్ అదర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్' అనే రాజకీయ పార్టీ ఏర్పాటైంది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 29ఏ కింద పార్టీ రిజిస్ట్రేషన్ కోసం దాని అధ్యక్షుడు రత్న సభాపతి ఏప్రిల్ 29న ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ



పార్టీ ఉమ్మడి గుర్తుపై పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతుందని ఆందోళన చెందుతూ ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మినీ పుష్కర్ణ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. "తమిళనాడులో 2026 జనవరిలో అసెంబ్లీ ఎన్నికల ప్రకటన వెలువడే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్‌లో జాప్యం జరిగితే, పార్టీ ఉమ్మడి గుర్తుపై పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు" అని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. విచారణ సందర్భంగా, పార్టీ దరఖాస్తుకు సంబంధించిన భౌతిక వెరిఫికేషన్ కోసం అక్టోబర్ 13నే తమిళనాడు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు (సీఈఓ) లేఖ రాశామని, అయితే వారి నుంచి ఇంకా సమాచారం అందలేదని ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, వెరిఫికేషన్ ప్రక్రియను వీలైనంత వేగంగా, ఆరు వారాల్లోగా పూర్తి చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఆ తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేసింది.

# చంద్రుడిపై వాతావరణంపై సూర్యుడి ప్రభావం!

చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగి చరిత్ర సృష్టించిన చంద్రయాన్-2.. తాజాగా మరో కొత్త సమాచారాన్ని పంపింది. చంద్రుడిపై సూర్యుడి ప్రభావాన్ని గురించింది. ఈ విషయాన్ని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ వెల్లడించింది. చంద్రుని ఎక్సోస్పియర్, వాతావరణం, ఉపరితలంపై అంతరిక్ష వాతావరణం ప్రభావాన్ని అర్థం చేసుకునేందుకు ఈ సమాచారం సహాయపడుతుందని ఇస్రో పేర్కొంది. ఇస్రోకు చెందిన చంద్రయాన్-2 లూనార్ ఆర్బిటర్ అంతరిక్ష శాస్త్ర రంగంలో తొలిసారిగా ఈ సమాచారాన్ని సేకరించినట్లుగా వెల్లడించింది. చంద్రయాన్-2 లోని సాంకేతిక పరికరం అయిన ఛేస్-2 సూర్యుడి నుంచి వెలువడే కరోనల్ మాస్ ఎజెక్షన్ చంద్రుడి ఎక్సోస్పియర్‌పై ప్రభావాన్ని పరిశీలించింది. ఈ భారీ సౌర తుఫాను చంద్రుడిని తాకిన సమయంలో చంద్రుని పగటిపూట ఎక్సోస్పియర్‌లో మొత్తం పీడనం అకస్మాత్తుగా పెరిగిందని చంద్రయాన్-2 డేటా తెలిపింది. వాతావరణంలోని అణువులు, వాటి సాంద్రత పది రెట్లు ఎక్కువ పెరిగిందని ఛేస్-2 నమోదు చేసిందని ఇస్రో పేర్కొంది. ఈ సంఘటన 10 మే 2024న జరిగింది. ఈ సమయంలో సూర్యుడి కరోనల్ మాస్ ఎజెక్షన్ల ప్రభావం చంద్రుడిపై పడినట్లుగా ఇస్రో పేర్కొంది. చంద్రుడికి భూమిలా అయస్కాంత క్షేత్రం, దట్టమైన వాతావరణం లేనందున ఈ కరోనల్ మాస్ ఎజెక్షన్‌ల వెలువడిన కణాలు నేరుగా చంద్రుడి ఉపరితలాన్ని ఢీకొట్టినట్లుగా పేర్కొంది. ఈ కణాల ప్రభావం వల్ల చంద్రుని ఉపరితలం నుంచి పెద్ద సంఖ్యలో అణువులు ఎక్సోస్పియర్‌లోకి వెళ్లాయని.. దాంతో అత్యంత సన్నని పొర ప్రతికూలంగా ప్రభావితమైందని ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. సూర్యుడి నుంచి వచ్చే శక్తి, పేలుడు అయిన కరోనల్ మాస్ ఎజెక్షన్‌లు చంద్రుడి వాతావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చంద్రయాన్-2 మొదటిసారిగా



శాస్త్రీయంగా పరిశీలించిందని చెప్పింది.
ఇది చంద్రుడి ఎక్సోస్పియర్‌ను బాగా అర్థం చేసుకునేందుకు, ఉపరితలంపై అంతరిక్ష వాతావరణాన్ని అధ్యయనం చేసేందుకు ఉపకరిస్తుందని ఇస్రో తెలిపింది. చంద్రయాన్-2 మిషన్‌ను జూలై 22, 2019న శ్రీహరికోట నుంచి %+ూాఎ-వీఎ×××-వీ%1 రాకెట్ ద్వారా ప్రయోగించారు. ఈ మిషన్ ఎనిమిది శాస్త్రీయ పరికరాలను మోసుకెళ్లి 20 ఆగస్టు 2019న చంద్ర కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. విక్రమ్ ల్యాండర్‌తో 7 సెప్టెంబర్ 2019న సంబంధాలు కోల్పోయినప్పటికీ.. ఆర్బిటర్ ఇప్పటికీ 100 కి.మీ %ఇ% 100 కి.మీ చంద్ర కక్ష్యలో తిరుగుతూనే ఉన్నది. ఎప్పటికప్పుడు డేటాను సేకరించి ఇస్రోకు పంపుతుంది. చంద్రుడిపై సూర్యుడి ప్రభావాన్ని శాస్త్రవేత్తలు లోతుగా అర్థం చేసుకోవడానికి ఈ డేటా ఎంతో ఉపయోగపడుతుంది శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. భవిష్యత్‌లో చంద్రుడిపైకి పరిశోధనా కేంద్రాలను, మావన ఆవాసాలను ఏర్పాటు చేయాలని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ క్రమంలో సూర్యుడి కరోనల్ మాస్ ఎజెక్షన్లు పెద్ద సవాల్‌గా నిలిచే అవకావం ఉందని.. వీటిని దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్లాల్సి ఉంటుందని ఇస్రో పేర్కొంది.

# ఎంఐఎం తొలి జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు చాన్స్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల రాజకీయాలు వేగంగా మారుతున్న తరుణంలో, అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఆదివారం నాడు 25 మంది అభ్యర్థులతో తన తొలి జాబితాను విడుదల చేసింది. అయితే, ఈ జాబితాలో ఇద్దరు హిందూ అభ్యర్థులకు స్థానం కల్పించడం ఆసక్తికరంగా మారింది. ఎక్కువగా ముస్లిం ఓటు బ్యాంకుపై ఆధారపడే పార్టీగా పేరున్న ఎంఐఎం, ఈసారి భిన్నమైన పంథాను ఎంచుకుంది. తమ పార్టీ అభ్యర్థుల జాబితాను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. రాష్ట్రంలోని బలహీన, అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తామని ఈ సందర్భంగా పార్టీ స్పష్టం చేసింది. గత ఎన్నికల్లో సీమాంచల్ ప్రాంతంలో మంచి ఫలితాలు సాధించిన ఎంఐఎం, ఈసారి తన ప్రభావాన్ని మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. విడుదలైన జాబితా ప్రకారం, ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ అమౌర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. ఇక హిందూ అభ్యర్థులైన రాణా రంజిత్ సింగ్‌కు ఢాకా స్థానం, మనోజ్ కుమార్ దాస్‌కు సికంద్రా స్థానం కేటాయించారు. వీరితో పాటు జోకిహత్ నుంచి ముర్షిద్ ఆలం, బహదూర్‌గంజ్ నుంచి తౌసిఫ్ ఆలం, కిషన్‌గంజ్ నుంచి షమ్స్ ఆగాజ్ వంటి కీలక నేతలకు కూడా టికెట్లు దక్కాయి. ఈ ఎన్నికల్లో ఎంఐఎం ఒంటరిగా కాకుండా, ఆజాద్ సమాజ్ పార్టీ మరియు జనతా పార్టీలతో



కలిసి కూటమిగా పోటీ చేస్తోంది. దళితులు, మైనారిటీలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం తమ కూటమి పోరాడుతుందని ఎంఐఎం రాష్ట్ర అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్ తెలిపారు. కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్నాయి. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# మా నేషనల్ టైమ్ సెంటర్‌పై అమెరికా సైబర్ దాడి

తమ దేశంలో ప్రామాణిక సమయాన్ని పర్యవేక్షించే నేషనల్ టైమ్ సెంటర్‌పై అమెరికా సైబర్ దాడి చేసినట్లు చైనాకు చెందిన మినిస్ట్రీ ఆఫ్ స్టేట్ సెక్యూరిటీ ఆరోపించింది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక కథనంలో పేర్కొంది. ఈ హ్యాకింగ్ వెనుక అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ హస్తం ఉన్నట్లు వెల్లడించింది. మార్చి 2022లో తొలిసారి ఈ సైబర్ దాడులు మొదలైనట్లు పేర్కొంది. నేషనల్ టైమ్ సెంటర్‌లోని ఉద్యోగుల ఫోన్లు, కంప్యూటర్ల నుంచి సున్నితమైన సమాచారాన్ని అమెరికన్లు తస్కరించినట్లు చెప్పింది. ఈ ఆరోపణలపై అమెరికా ఇప్పటి వరకు స్పందించలేదు. టైమ్ సెంటర్ ఉద్యోగులు వాడే విదేశీ ఫోన్లలోని మెసేజింగ్ యాప్‌లో ఉన్న బలహీనతలను ఆధారంగా చేసుకొని హ్యాకింగ్‌కు పాల్పడినట్లు చైనా పేర్కొంది. అమెరికా, ఐరోపా, ఆసియా వ్యాప్తంగా ఉన్న వర్చువల్ సర్వర్లను దాడులకు వాడుకొన్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన బలమైన ఆధారాలను చైనా సైబర్ సెక్యూరిటీ సంస్థలు సేకరించినట్లు వెల్లడించింది. దీంతో పాటు తమ రక్షణ వ్యవస్థను కూడా అప్‌గ్రేడ్ చేసుకొన్నట్లు చెప్పింది. చైనాలోని షాంక్సీ ప్రావిన్స్‌లోని షియాన్ నగరంలో నేషనల్ టైమ్ సర్వీస్ సెంటర్ ఉంది. చైనీస్ ఆకాడమీ ఆఫ్ సైన్సెస్ దీనిని నిర్వహిస్తోంది. దేశంలోని ప్రామాణిక సమయాన్ని అత్యంత కచ్చితత్వంతో నిర్వహిస్తుంది. ముఖ్యంగా కమ్యూనికేషన్స్, ఫైనాన్స్, పవర్, ట్రాన్స్‌పోర్ట్, మ్యాపింగ్ డిఫెన్స్ రంగాలకు ఇది అత్యంత కీలకమైంది.




## మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు




మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ ఠాక్రే ఆరోపించారు. ఓటర్ల జాబితాను సరిచేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా నిర్వహిస్తారని ఎన్నికల సం ఘాన్ని ప్రశ్నించారు. పార్టీ బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశంలో ఆయన ఈమేరకు ప్రసంగిం చారు. అవకతవకలతో కూడిన ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లకు అవమానకరమని పేర్కొన్నారు. నకిలీలను గుర్తించేందుకు ఓటర్ లిస్ట్‌లను పరిశీలించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. "ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోంది. రానున్న ఎన్నికల కోసం రాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని తెలిసింది. ముంబయిలో 8-10 లక్షల మంది, ఠాణె, పుణె, నాసిక్‌లలో 8-8.5 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇదే జరిగింది. ఇలాగే ఎన్నికలు నిర్వహిస్తే.. అది ఓటర్లను, దేశాన్ని అవమానించడమే అవుతుంది" అని రాజ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తే అధికార పార్టీలు కలత చెందుతున్నాయని, ఇది వారిని బాధపెడుతోందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే.. తొలుత ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలని రాజ్ ఠాక్రే డిమాండ్ చేశారు. నకిలీ ఓటర్లను చేర్చడం ద్వారా ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటోందని నేరుగా భాజపా పేరు ప్రస్తావించకుండా ఆరోపించారు. ఓటేసినా.. వేయకపోయినా.. మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందని, ఇది ఎటువంటి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎస్‌కు దారుణ ఫలితాలు రావడంపై స్పందిస్తూ.. ఓటింగ్ ప్రక్రియే రాజీపడితే తమకు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎలా ఉంటారన్నారు. ఆ ఎన్నికల్లో అధికార పార్టీ ఎలా గెలిచిందో అందరికీ తెలుసన్నారు. మహారాష్ట్రలో గతేడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకొన్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. 2019-24 మధ్య మహారాష్ట్రలో 31 లక్షల మంది ఓటర్లు పెరిగితే.. ఆ తర్వాత ఐదు నెలల్లోనే 41 లక్షలమంది పెరిగారన్నారు. ఇటీవల కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ), ఎంఎన్ఎస్ తదితర ప్రతిపక్ష పార్టీల నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.

## 3 లక్షలు దాటిన డిస్‌లైక్‌లు.. యూట్యూబ్‌లో మోదీ 'చెత్త రికార్డు'



భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. తాజాగా మోదీని కీర్తిస్తూ ఒక పాట విడుదల కాగా.. ఆ పాటకు దాదాపు 3 లక్షలకు పైగా డిస్‌లైక్‌లు (వ్యతిరేకంగా) వచ్చాయి. ప్రధాని మోదీ రాజకీయ రంగంలో కీలక పదవుల్లో సేవలందిస్తూ ఇటీవల 25 ఏళ్ల మైలురాయిని అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 2000లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమై, 2014 నుంచి దేశ ప్రధానిగా కొనసాగుతూ మోదీ జీ ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు. అయితే మోదీ నాయకత్వాన్ని కీర్తిస్తూ బాలీవుడ్‌కి చెందిన స్టార్ నిర్మాణ సంస్థ టీ సిరీస్ ఒక పాటను విడుదల చేసింది. 'మోదీ హై తో ముంకిన్ హై' అనే పాటను విడుదల చేయగా.. ఇందులో మోదీ పాలన గురించి వివరించారు. అయితే ఈ ప్రచార గీతం నెటిజన్లను ఆగ్రహానికి గురి చేసింది. ఇది 'పొలిటికల్ ప్రాపగాండా' అని ప్రజల పన్ను డబ్బును ప్రధాని గత 11 ఏండ్లుగా వృథా చేస్తున్నాడని నెటిజన్లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ పాట మరో రికార్డును అందుకుంది. యూట్యూబ్‌లో విడుదలైన ఈ పాటకు వారం రోజుల్లోనే లక్షకు పైగా డిస్‌లైక్‌లు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ రికార్డును మళ్లీ చెరిపివేస్తూ.. తాజాగా 3 లక్షలకు చేరింది. ప్రస్తుతం 'మోదీ హై తో ముంకిన్ హై' పాటను 35 వేల మంది లైక్ చేయగా.. 3 లక్షల 13 వేల మంది డిస్‌లైక్ (వ్యతిరేకంగా)బటన్‌ని లైక్ చేశారు. దీంతో మోడీపై వ్యతిరేకత ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చని ప్రజలు కామెంట్లు పెడుతున్నారు.

## దీపావళి వేళ ఢిల్లీలో తీవ్రంగా వాయు కాలుష్యం



దీపావళి వేళ ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమైంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అనేక ప్రాంతాల్లో 280కి పైగా అధ్వాన్నంగా ఉంది. ఇది అధ్వాన్నస్థాయి కాలుష్య కేటగిరీ పరిధిలోకి వస్తుంది. వాయు నాణ్యత భారీగా పడిపోవడంతో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఆందోళన వ్యక్తంచేసింది. ఇక అక్షరధామ్ ప్రాంతంలో అయితే వాయు నాణ్యత ఏకంగా 426గా ఉంది. ఈ సీజన్‌లో ఢిల్లీలో ఇదే అత్యధిక కాలుష్య స్థాయి అని సీపీసీబీ వెల్లడించింది. ఆనంద్ విహార్ ప్రాంతం 418 ఏక్యూఐతో తర్వాతి స్థానంలో ఉంది. పెరుగుతున్న కాలుష్య స్థాయులను అరికట్టడానికి ఇండియా గేట్ వద్ద వాటర్ స్ప్రింక్లర్లను మోహరించినట్లు పీసీబీ అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ఇవాళ వాయు నాణ్యత 269గా నమోదైంది. ఢిల్లీలోని 38 వాయు పర్యవేక్షణ కేంద్రాలలో తొమ్మిది కేంద్రాల పరిధిలో ఇప్పటికే వాయు నాణ్యత అత్యంత పేలవమైన కేటగిరిలోకి వచ్చింది. ఆనంద్ విహార్‌లో (389), వజీర్‌పూర్ (351), జహంగీర్‌పురి (310), ద్వారక (310) ఏక్యూఐలతో అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. శీతాకాలం గాలితో తేమ పెరగడం, వాహన ఉద్గారాలు పెరగడంవల్ల కాలుష్యం తీవ్రమైనట్లు కాలుష్య నియంత్రణ అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల్లో కాలుష్య స్థాయులు తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశిస్తున్నందున నియంత్రణ చర్యలను ముమ్మరం చేస్తున్నామని చెప్పారు. దీపావళి పండగ నేపథ్యంలో పెద్ద మొత్తంలో టపాసులు కాల్చడం, పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనంవల్ల వాయు నాణ్యత మరింత క్షీణించే అవకాశం ఉన్నట్లు ఎయిర్ క్వాలిటీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ అంచనా వేసింది.

# అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్.

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు. తెలుగు వాడి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. ఆనాడు మన ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేస్తే ఢిల్లీనే గడగడలాడించి తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఏ ఆశయాలతో తెలుగుదేశాన్ని స్థాపించారో అక్కడి నుంచి జన నాయకుడు, మన నాయకుడు చంద్రబాబునాయుడు గారు ముందుకు తీసుకెళ్లారు. చంద్రబాబునాయుడు గారు తెలుగువాడి సత్తాను ప్రపంచానికే పరిచయం చేశారు. 1995లో పెద్దఎత్తున సంస్కరణలు తీసుకువచ్చి ఐటీ విద్యను దగ్గర చేశారు. కంప్యూటర్ అన్నం పెడుతుందా అని ఆనాడు చాలా మంది ఎగతాళి చేశారు. ఫ్లైఓవర్లు కడితే అభివద్ధి జరిగినట్లా, ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల ఏం జరుగుతుందని ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు వారి నోటి నుంచి మాట రావడం లేదు. ఆయన వయస్సు 75 అయినా ఇప్పటికీ 25 ఏళ్ల కుర్రాడిలా పరిగెడతారు. ఆయన మంత్రివర్గంలో చాలా మంది యువకులం ఉన్నాం. ఇప్పటికీ ఆయన స్పీడ్ ను మేం అందుకోలేకపోతున్నాం. ఆయన క్వాంటం కంప్యూటింగ్ అంటే నాకే అర్థం కాలేదు. నేను చాట్ జీపీటీలో వెతికాను. అందుకే ఆయనను విజనరీ అంటాం. ఇంకొకరిని ప్రిజనరీ అంటాం. అర్థం అయిందా రాజా! అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐ లు నాన్ రెసిడెంట్ ఇండియన్స్ అంటారు. నేను మాత్రం మిమ్మల్ని ఎంఆర్ఐ లు అంటాను. ఎంఆర్ఐ లు అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. గత 16 నెలలుగా మీరు చూస్తే.. ఏ రాష్ట్రానికి రాని విధంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఒక్క ఏపీకి వచ్చాయి. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ నినాదం. అనంతపూర్ ను ఒక ఆటోమోటివ్ హబ్ గా, ఉత్తర అనంతపూర్, కర్నూలును రెన్యూవబుల్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. లైమ్ స్టోన్ ఉన్న దగ్గర సిమెంట్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ హబ్ గా మారుస్తాం.



నెల్లూరుకు రిఫైనరీని కూడా తీసుకురాబోతున్నాం. ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, కష్ణా, గుంటూరు జిల్లాలను క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీగా, ఉభయ గోదావరి జిల్లాలను డిఫెన్స్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కష్టపడుతున్నాం. కర్నూలుకు డ్రోన్ సిటీని ఇప్పటికే ప్రకటించాం. పనులు కూడా మొదలుపెడుతున్నాం. ఉత్తరాంధ్రను మెడికల్ డివైజ్ మ్యానుఫాక్చరింగ్, ఫార్మా హబ్ తో పాటు స్టీల్ సిటీగా, ఇప్పుడు ఏకంగా డేటా సిటీగా తీర్చిదిద్దుతోంది మీ ప్రజా ప్రభుత్వం. కేంద్ర సహకారంతో కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ.. ఇలా అనేక కార్యక్రమాలు మనం చేయగలుగుతున్నాం. వాస్తవంగా గూగుల్ సిటీ కూడా మనకు వచ్చిందంటే దానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ సహకారం. గూగుల్ ను ఏపీకి రావాలని నేను కోరినప్పుడు కేంద్రంలో కొన్ని చట్టాల్లో సవరణలు చేయాలని చెప్పారు. అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోదీతో మాట్లాడారు. అప్పుడు ప్రధాని స్వయంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారితో మాట్లాడి చట్టాలను సవరించే పరిస్థితి. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ ఇదేవిధంగా జరిగింది. ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అనకాపల్లికి వచ్చింది. ఈ కార్యక్రమంలో సిడ్నీలో భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్.జానకీ రామన్, ఏపీ ఎన్ఆర్ టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్ తో పాటు వెంకటేష్ ఎనికేపాటి, కిషోర్ బలుసు, విజయ్ చెన్నుపాటి, నవీన్ కుమార్ నెలవల్లి, విశ్వనాథ్ దాసరి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని ఏఐకి చిరునామాగా మారుద్దాం

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజ్‌తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై చర్చించాలన్నారు. లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పీ4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, ప్రస్తుతం ఏపీలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సీఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అప్పుడే సంపద సష్టికి ఆస్కారం కలుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకుసాగాలని అన్నారు. మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనం అని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని సీఎం పేర్కొన్నారు. విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలని అన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును ఏపీ నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లాంటి కార్యక్రమాలు కూడా అనుసంధానించాలని ముఖ్యమంత్రి అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఏపీలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం లాంటి అంశాలను ప్రస్తావించాలని పేర్కొన్నారు. 21వ శతాబ్దం భారత్‌దే అన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## ప్రతీ పనికి ఓ రేటు... ఆ జిల్లాకే సపరేట్...

# దొరకని దొరలు చాలా శాఖల్లో అనేక మంది..?

**కాకినాడ :** కోనసీమ జిల్లాల పునర్విభజన తరువాత వేగంగా అభివృద్ధి చెందుతోంది కోనసీమ ప్రాంతం.. ఈక్రమంలోనే ఇక్కడ భూముల రేట్లకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి.. దీంతో ముఖ్యంగా రెవెన్యూ శాఖలో లంచావతారాలు మితిమీరిపోయి ఆర్జీదారుల నుంచి దండుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. వీఆర్ఏ స్థాయి నుంచి తహసీల్దార్ స్థాయి వరకు అన్నిచోట్ల లంచాలు లేనిదే ఏ పని అవ్వడం లేదంటున్నారు దరఖాస్తుదారులు. అటు జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలు ఇప్పుడిప్పుడే అభివృద్ధి అవుతుండగా ఈ గ్రామాల పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు కూడా ఇదే తరహా అవినీతి లీలలు సాగిస్తున్నారంటున్నారు. ఇక జిల్లా కేంద్రమైన అమలాపురం టౌన్ ప్లానింగ్, అర్బన్ డెవలప్‌మెంట్, రూరల్ డెవలప్‌మెంట్ ఇలా అనేక శాఖల్లో అవినీతి జోరందుకుం దన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి బలం చేకూరుస్తూ ఇటీవల కాలంలో ఒక్క అంబేద్కర్ కోనసీమ ప్రాంతంలోనే ఏసీబీ అధికారుల దాడుల్లో అడ్డంగా బుక్కయిపోతున్నవారు కోనసీమ ప్రాంతం వారే ఉండడం విస్మయానికి గురిచేస్తోంది. ఏసీబీ అధికారులు వలకు ఓ పెద్ద అవినీతి చేప చిక్కింది. అమలాపురం తహసీల్దార్ గా పనిచేస్తున్న పి.అశోక్ ప్రసాద్ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికి పోయాడు.. రాజమండ్రి సమీపంలోని రాజవోలుకు చెందిన గంధం దుర్గా కొండలరావు తండ్రి గంధం సత్యనారాయణ అమలాపురం రూరల్ జనుపల్లిలో 15 సెంట్లు భూమిని గతంలో కొనుగోలు చేశారు. ఈ భూమిని విక్రయించేందుకు కొలతలు అవసరం కాగా దీని నిమిత్తం దుర్గా కొండల రావు దరఖాస్తు చేసుకున్నాడు. అయితే కొలతలు నిర్వహించాలంటే రూ.లక్ష ఇవ్వాలంటూ తహసీల్దార్ డిమాండ్ చేశాడు. చివరకు రూ.50 వేలు ముందస్తుగా ఇవ్వాలని, కొలతలు పూర్తయ్యాక మిగిలిన రూ.50 వేలు ఇవ్వాలని సూచించడంతో లంచం ఇవ్వడం ఇష్టంలేని ఫిర్యాదుదారుడు దుర్గా కొండలరావు రాజమండ్రి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దుర్గా కొండలరావు నుంచి ఇదే తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తోన్న వీఆర్ ఏ రాము రూ.50 వేలు తీసుకుని తహసీల్దార్ అశోక్ ప్రసాద్‌కు ఇస్తున్న సమయంలో ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా ఇద్దరూ దొరికి పోయారు. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తహసీల్దార్ అశోక్ ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ రాముపై కేసు నమోదు చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ విషయం స్థానికంగా పెద్ద సంచలనం అయ్యింది.. లంచాలకు రుచి మరిగిన అవినీతి అధికారుల్లో వణుకు మొదలయ్యింది.. ఇటీవల కాలంలోనే తనకున్న పొలాన్ని మ్యుటేషన్ చేసి ఇచ్చేందుకు ఉప్పలగుప్తం మండలం చల్లపల్లికి చెందిన ఓ రైతు నుంచి అదే గ్రామ వీఆర్వోగా పనిచేస్తున్న వీఆర్వో రూ.20 వేలు డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేను. ఎంతో కొంత ఇస్తాను అని చెప్పినా రేపు రా.. మాపు రా.. అంటూ కాలం గడుపుతున్న వీఆర్వోపై విసుగెత్తని సదరు ఫిర్యాదుదారుడు రాజమండ్రి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. సదరు వీఆర్వో తన స్వగ్రామం అయిన సామంతకుర్రు తీసుకువచ్చి లంచం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో నేరుగా ఏసీబీ అధికారులు ఫిర్యాదుదారుడ్ని తీసుకుని వెళ్లి లంచం ఇస్తున్న సమయంలో అడ్డంగా బుక్ చేశారు.రెండు నెలల క్రితం ఆలమూరు మండలంలో మహిళా సబ్ రిజిస్టర్ ఒకరు ఇలానే లంచం సొమ్ము తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా బుక్కయ్యాడు. మూడు నెలల క్రితం రావులపాలెం పోలీస్ స్టేషన్‌లో సీఐ, అంతకుముందు ఏడాది క్రితం ఎస్సై ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. రాజోలు నియోజకవర్గం పరిధిలోని సఖినేటిపల్లిలో వీఆర్వో రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. ముమ్మిడివరం నియోజకవర్గంలోని కాట్రేనికోన మండలంలో ఓ వీఆర్వో లంచం సొమ్ము తీసుకుంటూ ఏసీబీ వలకు చిక్కాడు.. ఇలా మొత్తం మీద అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతంలో వరుసగా లంచావతరాలు దొరికిపోవడం చర్చనీయాంశం అవుతోంది.. లంచం ఇస్తేనే కానీ ఫైల్‌ను పక్కకు కూడా జరపని లంచావతరాలు ప్రభుత్వ శాఖలో తిష్టవేసుకుని ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.. అందులోనూ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా ఏర్పడ్డాక భూముల రేట్లు ఆకాశంలోకి ఎగబాకడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన విషయంలోనూ అభివృద్ధి పథంగా ముందుకు వెళ్తున్న పరిస్థితి కనిపిస్తోందని, ఈక్రమంలోనే అవినీతివైపు ప్రభుత్వ ఉద్యోగులు అర్రులు చాస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణానికి ఆనుకుని ఉన్న గ్రామాల్లో అయితే కొంతమంది రెవెన్యూ శాఖలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పట్టణంలోని టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు, కొంతమంది సబ్ రిజిస్ట్రార్ ఇలా భూ సంబందిత వ్యవహారాలు చూసే శాఖల్లోని అధికారులు చాలా మంది లంచాల సొమ్ముకు అలవాటు పడి ప్రతీ పనిలోనూ బల్లకింద చేయిచాపే పరిస్థితి కనిపిస్తోందంటున్నారు.

## 'లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధం.. ఎక్కడికి రమ్మన్నా వస్తా'

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవీఆర్ఎస్ కాల్స్ ను నకిలీ మద్యం కోసం టీడీపీ వాడుతుంది. నకిలీ మద్యం ఎక్కడ తయారయింది... ఎక్కడకు సరఫరా అయిందో ఎందుకు ఎంక్వరీ చేయడం లేదు.డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రభుత్వం మాపై విమర్శలు చేస్తుంది. అద్దేపల్లి జనార్థన్‌కు రెడ్ కార్పెట్ వేసింది టీడీపీ ప్రభుత్వమే. అ?ద్దెపల్లి జనార్థన్, టీడీపీ కుమ్మక్కయ్యాయి. ఏ విచారణకైనా సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నంచి స్పందనలేదు. జైలుకు పంపించి రాక్షసానందం పొందడం బాబుకు అలవాటు. దమ్ముంటే నాకు లై డిటెక్టర్ టెస్ట్ చేయండి. ప్రభుత్వం ఎక్కడికి రమ్మన్నా.. వస్తా. ఏపీలో మంచినీటి ్రకుళాయిల కన్నా.. బెల్ట్ షాపులే ఎక్కువ. నారా వారి సారా పాలనను డోర్ డెలివరీ చేస్తున్నారు' అని మండిపడ్డారు.

## జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరం

-మొదటిపేజీ తరువాయి

గణనీయంగా తగ్గించాయన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలలో నష్టం వచ్చినప్పటికీ, ప్రజలలో కొనుగోలు శక్తి ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణల కనరణంగా మనం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులైనా పాలు నుండి వాహనాలు, రైతులు సాగుకు వినియోగించే వస్తువులు, ట్రాక్టర్లు వంటి యంత్ర పరికరాలు, భారీ వాహనాలు లక్షల రూపాయలలో తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ముడిసరుకులు ధరలు తగ్గి, వస్తువులు తయారీ తగ్గడంతో మన దేశ ఉత్పత్తులు తక్కువధరలకే నాణ్యమైన వస్తువులు లభించడంతో ప్రపంచ స్థాయిలో మన ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరిగి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత పెరుగుతాయన్నారు. ఔషదాలపై 5 శాతానికి జీఎస్టీ తగ్గించడం, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు వాడే ఔషదాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడంతో వాటిని వినియోగించేవారి ఎంతో స్వాంతన కలుగుతుందన్నారు. అంతేకాక జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాల ప్రీమియంలపై జీఎస్టీ ని పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వీటిని ప్రజలందరూ పూర్తిగా తెలుసుకునేలా, జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందేలా, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వాటిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై జిల్లాలోని 7 లక్షల కుటుంబాలకు ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేస్తుకుంటున్నారని, నెలరోజుల్లోనే షుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా అమ్మకాలు పెరిగాయన్నారు. పాత జీఎస్టీ ధరలకు వస్తువులను అమ్మే వారిని ప్రజలు ప్రశ్నించాలని, వారిపై ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు, జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలన్న లక్ష్యంతో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గడంతోపాటు ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎం. శ్రీహరి, నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ లో రహేజ పెట్టుబడులు

**విశాఖపట్టణం :** విశాఖలో ఇదివరకే గూగుల్, టీసీఎస్ డేటా సెంటర్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాయి. పలు కొత్త సంస్థలు, ఐటీ కంపెనీలు నగరానికి వస్తే త్వరలోనే విశాఖ రూపురేఖలో మారనున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ నిర్మాణ సంస్థ కె.రహేజా కార్పొరేషన్ విశాఖలో ఇన్వెస్ట్ చేయడానికి నిర్ణయం తీసుకుంది. విశాఖలో త్వరలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లు, ఐటీ సంస్థలకు అవసరమైన వాణిజ్య, నివాస భవనాల సముదాయాలు నిర్మించేందుకు రహేజా సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వస్తుందిఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి వీలుంటుంది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ రూ.2,172.26 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. మధురవాడ ఐటీ హిల్ నంబరు-3లో 27.10 ఎకరాలు భూమిని ప్రాజెక్టు కోసం కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 9,681 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయని రహేజా సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనలో పేర్కొంది.విశాఖలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఇటీవల ఢిల్లీలో సంస్థ ప్రతినిధులతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గూగుల్ సంస్థ ఏపీలో ఏకంగా 1.33 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రారంభంతో పలు ఐటీ, దాని అనుబంధ సంస్థలు నగరానికి రాబోతున్నాయి. ఈ సంస్థల ఏర్పాటుకు ఆఫీసు స్థలాలు కావాలి. ప్రస్తుతం మిలీనియం టవర్ 1, 2లో సుమారు 6 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలం టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలకు కేటాయించారు. విశాఖకు కొత్తగా రాబోతున్న కంపెనీలకు కార్యాలయ స్థలాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రహేజా సంస్థ చేపట్టే ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 28.65 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం ఆఫీసు కార్యాలయాల కోసం అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి, ఉత్పాదకత పెరుగుదలకు, అలాగే భారీ ఉద్యోగ అవకాశాలు సృష్టించడానికి దోహదపడనుంది.మొదటి దశలో 2028 నాటికి వాణిజ్య భవనాలను, నివాస సముదాయాలను 2030 నాటికి పూర్తి చేయాలని రహేజా సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పనుల కోసం రూ.663.42 కోట్లు ఇన్వెస్ట్ చేయనుంది. ఫస్ట్ ఫేజ్ ప్రాజెక్టు పనులతో 9.59 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి రానుందిరెండో దశలో 2031 నాటికి వాణిజ్య భవనాలను, 2035 నాటికి నివాస సముదాయాలను పూర్తిచేసేందుకు రహేజా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. రెండో దశలో రూ.1,418.84 కోట్లు వెచ్చించనుంది. తద్వారా 19.06 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులోకి తెస్తామని సంస్థ ఏపీ ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనల్లో పేర్కొంది.

## విజయసాయిరెడ్డి యాక్టివ్ పాలిటిక్స్...

**నెల్లూరు :** మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. రాజకీయాలకు సన్యాసం చెప్పి తాను వ్యవసాయం చూసుకుంటానని చెప్పిన విజయసాయిరెడ్డికి తిరిగి పాలిటిక్స్ పై మోజు పెరిగిందంటున్నారు. ఆయన తన అత్యంత సన్నిహితుడితో కలసి మాట్లాడినప్పుడు ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిసింది. అయితే వైసీపీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న ప్రచారం జరిగింది. కానీ సాయిరెడ్డి ఇప్పటి వరకూ ఆ పార్టీలో చేరలేదు. బీజేపీ అయినా ఆయనను కాదనుకుని ఉండాలి. లేకుంటే అది ప్రచారానికే పరిమితమయి ఉండాలి. కానీ విజయసాయిరెడ్డి ఇప్పుడు ఏ పార్టీలో చేరతారన్నది ఆసక్తికరంగా మారింది. వైసీపీలో చేరే అవకాశాలు ఎంత మాత్రం లేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ మద్యం కేసులో విజయసాయిరెడ్డి ఇచ్చిన లీకులు కావచ్చు. తర్వాత వైఎస్ షర్మిలతో భేటీ అవ్వడంతో జగన్ పార్టీలోకి రీఎంట్రీ అనేది జరగని పని అని అందరూ అభిప్రాయపడుతున్నారు. అందులో వైఎస్ జగన్ విషయంలో సాయిరెడ్డిని తిరిగి చేర్చుకునేది ఉండకపోవచ్చు. విజయసాయిరెడ్డి చెప్పిన తర్వాత ఏపీ మద్యం కేసులో రాజ్ కేసిరెడ్డి పేరు బయటకు రావడంతో పాటు పలు రకాల ఆరోపణలు చేయడం, జగన్ పై కోటరీ అంటూ విమర్శలు చేయడంతో విజయసాయిరెడ్డిని జగన్ పార్టీలోకి తిరిగి చేర్చుకునే అవకాశాలుండకపోవచ్చు. ఇక విజయసాయిరెడ్డి టీడీపీలో చేరాలనుకున్నప్పటికీ బహుశా చంద్రబాబు నాయుడు అంగీకరించే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ తో పాటు పార్టీపైన చేసిన విమర్శలను క్యాడర్ ఎవరూ మర్చిపోలేదు. సాయిరెడ్డిని పార్టీలో చేర్చుకుంటే క్యాడర్ నుంచే అసహనం వ్యక్తమయ్యే అవకాశముంది. ఇక ఆయనకు ఏపీలో మిగిలిన పార్టీలు ఒక రెండే రెండు. ఒకటి జనసేన రెండు కాంగ్రెస్. జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అది కూడా సాయిరెడ్డికి సాధ్యం కాకపోవచ్చు. చేరినా నామమాత్రపు నేతగానే మిగిలిపోవచ్చు. ఇకపోతే మిగిలింది కాంగ్రెస్ ఒక్కటే. ఏపీలో ఏమీ లేని కాంగ్రెస్ కు వైఎస్ షర్మిల పీసీసీ చీఫ్ గా ఉండటంతో కీలకంగా మారే అవకాశముంటుంది. షర్మిలకు రాజకీయంగా వెన్నుదన్నుగా ఉంటారన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తుంది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## సంపాదకీయం

# తీరని మానసిక ఆరోగ్య సంక్షోభం

కోచింగ్ సెంటర్ల హబ్‌గా పేరు పొందిన రాజస్థాన్‌లోని కోటలో విద్యార్థులు తరచుగా ఆత్మహత్యలకు పాల్పడుతుండడం సంచలనం కలిగిస్తున్న సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్ లోని షాజహాన్‌పూర్‌లో యువదంపతులు తమ నాలుగునెలల పసివాడికి విషం ఇచ్చి తరువాత ఆత్మహత్య చేసుకోవడం హృదయ విదారక సంఘటన. వారి సూసైడ్ నోట్‌లో తమ ఇల్లు, కారు అమ్మి అప్పులు తీర్చాలని రాశారు. ఈ వైపరీత్యాలను వ్యక్తిగతంగా పరిశీలిస్తే ఈ విషాదాంతాలు దేశంలోని సంక్షోభాన్ని తెరపైకి తీసుకొస్తాయి. ఈ భయంకరమైన జాతీయ మానసిక ఆరోగ్య సంక్షోభం గ్రామాలు, నగరాలు, పాఠశాల తరగతులు, బోర్డు రూమ్స్, పొలాలు, ఇళ్ల వరకు వ్యాపించింది. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో యాక్సిడెంటల్ డెత్స్, సూసైడ్స్ ఇన్ ఇండియా (ఎడిఎస్‌ఐ) 2023 నివేదిక ప్రకారం దేశంలో 1,71,418 ఆత్మహత్యలు సంభవించాయి. తెలంగాణ ఉద్యోగాలు అంతకు ముందటి సంవత్సరం కన్నా 0.38 శాతం ఎక్కువ పెరిగాయి. అండమాన్, నికోబార్‌దీవులు, సిక్కిం, కేరళలలో ఆత్మహత్యల సంఖ్య ఎక్కువగా ఉండగా, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, కర్ణాటక, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో 40 శాతం కన్నా ఎక్కువగా ఆత్మహత్యల మరణాలు సంభవించాయి. గ్రామీణ భారతం కన్నా నగరాల్లో ఆత్మహత్యలు ఎక్కువగా కొనసాగుతున్నాయి. ఇది నగరజీవితంలో ఒత్తిళ్లను ప్రతిబింబిస్తోంది. ఆత్మహత్యలకు బలైన వారిలో 72.8% పురుషులు ఉండటం లింగ ఆధారిత ఆర్థిక, సామాజిక ఒత్తిడిని వెల్లడిస్తుంది. ఆత్మహత్యల్లో 31.9% కుటుంబ సమస్యలే కారణం అవుతుండగా, రోగాల బారినపడి అస్వస్థులు కావడం వల్ల 19%, మాదకద్రవ్యాలకు (డ్రగ్స్) బానిసై 7% మంది, ప్రేమ సంబంధాలు, వివాహాల సమస్యలతో 10% మంది ఆత్మహత్యలకు పాల్పడినట్టు తెలుస్తోంది. 2023 లో సంభవించిన మొత్తం ఆత్మహత్యల్లో దాదాపు 6.3% అంటే 10,786 మంది రైతుల ఆత్మహత్యలే. వీటిలో ఎక్కువగా మహారాష్ట్ర, కర్ణాటకల్లోనే రైతుల ఆత్మహత్యలు జరిగాయి. 2014 నుంచి ఈ వ్యవసాయ సంక్షోభం తీవ్రంగా ఉండడంతో 1,00,000 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 1995 2015 మధ్య దాదాపు 2,96,000 కేసులు అప్పుల పాలవ్వడం, పంటలు దెబ్బతినడం, మార్కెట్ షాక్, వ్యవస్థాపరమైన నిర్లక్ష్యం వల్లనే సంభవించాయి. ఇళ్ల యజమానులు, సంరక్షకుల మరణాల సంగతి కూడా బయటపడకపోయినా పరిస్థితి అదే విధంగా ఉంటుంది. ముఖ్యంగా మహిళలు ఎక్కువ మనస్తాపానికి, వైవాహిక సమస్యలకు, గృహహింసకు గురవుతున్నారు. ఈ సమస్యలు అధికారిక గణాంకాల్లో ఇవి స్పష్టం కావడం లేదు. ఈ నేపథ్యంలోనే మనలో ఒకరికి ఒక సామాన్య ఉదయం అకస్మాత్తుగా మనుగడ బరువు భరించలేనంతగా అనిపించింది. అనారోగ్యం లేదా అలసట వల్ల కాదు. కానీ ప్రతి చిన్న పనికి తిమ్మిరి భావన అంటే అలసత్వం కనిపిస్తోంది. తమ పని పురోగతిలో ఉంది. కనిపించే సంక్షోభం లేదు. అయినప్పటికీ భరించలేనంత భారం అనిపిస్తోంది. అటువంటి నిశ్శబ్ద భయాందోళన క్షణంలో ఎవరితోనో మాట్లాడడం కన్నా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారమ్‌ను చేరువకావడం సురక్షితం అనిపిస్తోంది. మనుషులకు చేరువ అవడం కన్నా టెక్నాలజీ ఎందుకు అందుబాటులో ఉంది? అది ఒక బాధాకరమైన సత్యం లెక్కలేనంతమంది భారతీయులు ఆల్గోరిథమ్స్‌ను నమ్ముతున్నారు ఎందుకంటే వారికి వేరే ఎవరూ లేరు. ఇది సాంకేతిక వైఫల్యం కాదు, మానవ వైఫల్యం. దాదాపు 230 మిలియన్ మంది భారతీయులు మానసిక రుగ్మతలతో అల్లాడుతున్నారు. ఆధ్యాత్మిక పుస్తకాలు మానసిక కుంగుబాటు, ఆందోళననుంచి మానసిక రుగ్మత, డ్రగ్స్‌కు బానిసవ్వడం వరకు పట్టిపీడిస్తున్నాయి. ప్రతి ఐదుగురిలో నలుగురు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నా సామాజిక కళంకం, తలకు మించిన ఖర్చు, వైద్య నిపుణుల తీవ్ర కొరత కారణంగా అధికారిక లేదా వృత్తిపరమైన సంరక్షణ ఉండడం లేదు. ఈ విధంగా వ్యక్తి తన జీవిత కాలంలో కుంగుబాటుకు గురయ్యే పరిస్థితి 10.6% వరకు ఉండగా, నిర్దిష్ట చికిత్సల మధ్య అంతరం అంటే చికిత్స సరిగ్గా అందని సమయాలు 70% నుంచి 92% వరకు ఉంటోంది. ఆత్మహత్యల అధికారిక గణాంకాలు స్థిరంగా ఉంటున్నట్టు కనిపిస్తున్నా, ప్రతి లక్షమందిలో 16.3% ఆత్మహత్యల మరణాలు భారతదేశ అత్యధిక మానసిక ఆరోగ్య భారాన్ని తెలియజేస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వెల్లడించింది. ఈ సంఖ్యల వెనుక యువ యూనివర్శిటీ విద్యార్థిని తాను జీవించడానికి అనర్హురాలినంటూ సూసైడ్ నోట్‌రాసి బ్రిడ్జిపైనుంచి కిందకు దూకేయడం వంటి నిశ్శబ్ద నిరాశామయమైన గాథలున్నాయి. అనర్హురాలిని లేదా అనర్హుడను అన్న మాట హాస్టళ్లు, ఆఫీసుల్లో ఆత్మహత్యల నోట్‌ల్లో ప్రతిధ్వనించడం నిశ్శబ్ద నిరాశామయ పరిస్థితిని ప్రతిబింబిస్తోంది. భారత మానసిక ఆరోగ్య వ్యవస్థలో అప్రమత్తత అవసరం. ప్రతి లక్షమంది జనాభాకు ముగ్గురు సైకియాట్రిస్టులు తప్పనిసరి కాగా, కనీసం 1.7 మంది సైకియాట్రిస్టులైనా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తుండగా, భారత్‌లో కేవలం 0.75 మంది మాత్రమే సైకియాట్రిస్టులు ఉండడం చూస్తే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో తెలుస్తుంది. అలాగే నర్సులు, సైకాలజిస్టులు, సోషల్ వర్కర్లు కూడా చాలా తక్కువగా ఉంటున్నారు. కాలేజీలు, స్కూళ్లలో వేలాదిమంది విద్యార్థులకు 'కౌన్సెలింగ్' ఇవ్వడానికి పార్ట్‌టైమ్ టీచర్ అరుదుగా ఉంటుంటారు. యూనివర్శిటీలు, కోచింగ్ హబ్‌ల్లో కౌన్సెలింగ్ ఇచ్చేవారు నామమాత్రం. వారిని నియమించడానికి సరిగ్గా నిధులు కూడా ఉండవు. కాగితం మీద మాత్రం, చట్టాలు చాలా ప్రగతిదాయకంగా ఉంటాయి. ఆత్మహత్యల నేరరహితానికి, మానసిక ఆరోగ్యం హామీ ఇవ్వడానికి 2017 లో మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ అమలులోకి తెచ్చినా ఆత్మహత్యల మరణాలను 10% వరకైనా తగ్గించాలని 2022 లో నేషనల్ సూసైడ్ ప్రివెన్షన్ స్ట్రాటజీ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ఆత్మహత్యలు పెరుగుతూనే ఉన్నాయి. పాఠశాలల ఆధారంగా సైకొలాజికల్ సపోర్టు స్కీమ్ 'మనోదర్పణ్' అమలులోకి తెచ్చినప్పటికీ చాలా అచేతనంగా మిగిలిపోయింది. ఇవికాక 47 పోస్ట్‌గ్రాడ్యుయేట్ సైకియాట్రీ విభాగాలు, 25 ఎక్సలెన్స్ (శ్రేష్ఠత) సెంటర్లు మంజూరైనా, సిబ్బంది నియామకం, వేతనాల చెల్లింపు, శిక్షణ సమస్యల అంతరాలు అలాగే కొనసాగుతున్నాయి. మానసిక ఆరోగ్యానికి ప్రత్యేకించి రూ. 270 కోట్ల బడ్జెట్ కేటాయించినా, అధిక శాతం ఏమాత్రం ఖర్చు కాకుండా ఉండిపోయింది. విధానాలు శుష్క వాగ్దానాలుగా మిగిలిపోయాయి. ఈ రోజు కొన్ని కోట్లమంది భారతీయులు చాట్‌జిపిటి వంటి కృత్రిమమేధ (ఎఐ) సాధనాల వినియోగంలో నిమగ్నమవుతున్నారు. ఇది నమ్మకం వల్ల కాదు ఒంటరితనం వల్లనే. ఈ ఎఐ ప్లాట్‌ఫారమ్‌ను జోక్యం, గోప్యత హామీలు లేకపోయినా సంక్షోభమైనా, అనేక మంది యువ వినియోగదారులు చికిత్స అందించే వైద్యునిగా లేదా జీవిత తోడుగా పరిగణిస్తున్నారని ది ఓపెన్ ఎఐ సిఇఒ సామ్ ఆల్ట్‌మన్ అభిప్రాయం వెలిబుచ్చారు. ఎఐ సహకరిస్తుంది. కానీ క్రమబద్ధీకరణ లేకుంటే ఈ రిస్కులు వాస్తవానికి, మానవ భద్రతకు ప్రమాదకరమైన ప్రత్యామ్నాయంగా పరిణమిస్తాయి. భారతదేశం మానసిక ఆరోగ్యాన్ని తరువాతి ఆలోచనగా కాకుండా అత్యవసరమైనదిగా గుర్తించాలి. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చి అంతర మంత్రిత్వ టాస్క్‌ఫోర్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి. అది ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం రంగాలకు విస్తరించాలి. స్వయం ప్రతిపత్తిగల, స్వతంత్ర నిధుల కేటాయింపు వ్యవస్థగా స్పష్టమైన జవాబుదారీతనంతో నిర్వహించాలి. ఐదేళ్లలో ప్రతి లక్షమందికి కనీసం ముగ్గురు నుంచి ఐదుగురు వరకు మానసిక ఆరోగ్య వైద్య నిపుణులు ఉండేలా నియామకం చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో నియామకమైన వైద్యనిపుణులకు శిక్షణ పొడిగించి, స్కాలర్‌షిప్‌లు, రాయితీలు కల్పించాలి. కౌన్సెలింగ్‌ను స్వచ్ఛంద సంస్థలా కాకుండా ప్రజామౌలిక సదుపాయంగా పరిగణించాలి. ప్రతిస్కూలు, కాలేజీ, జిల్లా ఆసుపత్రి, వ్యవసాయ విభాగాల్లో పూర్తికాల శిక్షణ కౌన్సెలర్ ఉండాలి. ప్రతివారితో ప్రత్యక్ష అనుబంధం ఉండాలి. భారత్ తప్పనిసరిగా అత్యవసరంగా డిజిటల్ మెంటల్ హెల్త్ పర్యావరణ వ్యవస్థను క్రమబద్ధం చేయాలి. భావోద్వేగ సహాయ యాప్స్, ఎఐ సాధనాలు గోప్యతా రిస్కులను బహిర్గతం చేయాలి. పటిష్టమైన, నైతిక, చట్టపరమైన, నిబంధనల చట్రం ఉంటేకానీ, ఆ సాధనాలు నాణ్యమైన మానవ భద్రతను కల్పించలేవు.

# సముద్రతీరంలో సాంకేతిక అద్భుతం

కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రపంచాన్ని చాలా వేగంగా మారుస్తోంది. మనిషిలా ఆలోచించి నేర్చుకోవడమే కాదు.. మనిషిలానే తర్కించడం, సామర్థ్యం పెంచుకోవడం వంటి ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉంది. అలుపు, విరామం అన్నది లేకుండా పనిచేసే ఈ సాంకేతిక పరిజ్ఞానం మనిషి సృష్టించిన మరో అద్భుతం. ఈ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడంలో, వినియోగంలో భారతదేశం కూడా దూసుకెళుతోంది. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు వినియోగం అన్ని రంగాల్లోనూ తప్పనిసరి అవసరంగా మారిపోయింది. ఇప్పటికే దేశంలోని కీలక రంగాల్లో దాదాపు 48 శాతం పని కృత్రిమ మేధతోనే నిర్వహిస్తున్నారు. ఇది 55 శాతానికి పెరుగుతుందని అంచనా. చాలా రంగాలు 75 శాతం పైగా కార్యకలాపాలు ఏఐ సాయంతోనే నిర్వహిస్తున్నారని సమాచార సాంకేతిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కృత్రిమ మేధస్సు వినియోగంలో ప్రస్తుతం భారతదేశం అభివృద్ధి చెందుతున్న దశలో ఉంది. అనేక రంగాలు ఇప్పుడిప్పుడే ఏఐ సామర్థ్యాన్ని వినియోగించుకునే మార్గాలను అన్వేషించడం ప్రారంభించాయి. రోబోటిక్స్, మెషిన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ప్లాట్‌ఫారాలు రోజురోజుకూ వేగంగా అభి వృద్ధి చెందుతున్నాయి. పెరుగుతున్న వినియోగం.. అవగాహన ఓ పక్క ఆరోగ్య సంరక్షణ, విద్య, బ్యాంకింగ్, వ్యవసాయంతో సహా అనేక పరిశ్రమలలో ఏఐ ఉపయోగిస్తుంటే ప్రపంచం నేడు నాలుగో పారిశ్రామిక విప్లవ దశలో ప్రవేశించింది. ఈ దశకు వెన్నుదన్నుగా నిలవడంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోంది. విశాఖ ఈ సాంకేతిక విజ్ఞాన వికాసానికి వేదికై కృత్రిమ మేధస్సుకు పట్టం కట్టే విశాఖపట్నం ఇప్పుడు ప్రపంచ యవనికపై ఓ ప్రముఖ పాత్ర పోషించనుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, ఈ సాంకేతిక విప్ల వానికి ప్రధాన కేంద్రంగా ఎదగబోతోంది. గూగుల్ సంస్థ ఇక్కడ భారీ పెట్టుబడితో కృత్రిమ మేధస్సు కేంద్రాన్ని నిర్మించబోతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడితో దేశంలో ఇప్పటి వరకు వచ్చిన అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ప్రాజెక్ట్‌గా నిలబడనుంది. దీని ఫలితంగా రాష్ట్రానికి భారీ ఆర్థిక లాభాలు, సుమారు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు కలుగనున్నాయి. విశాఖపట్నం కేవలం ఒక తీరప్రాంత నగరం మాత్రమే కాకుండా, గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్‌తో అనుసంధానమైన అంత ర్జాతీయ కృత్రిమ




మేధస్సు, సాంకేతిక పరిజ్ఞానం కేంద్రంగా ఎదగబోతోంది. సముద్రగర్భ సబ్‌సీ కేబుల్స్ ద్వారా సింగపూర్, మలేసియా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో ఈ కేంద్రం నేరుగా సముద్ర గర్భం నుంచి అనుసంధానించ బడుతుంది. ఇది అంతర్జాతీయ డిజిటల్ మార్కెట్లో స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ కృత్రిమ మేధస్సు కేంద్రం ద్వారా విశాఖ, సమీప ప్రాంత యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకునే, కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే విస్తృత అవకాశాలు లభిస్తాయి. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాలు సాధించడం ద్వారా యువత ప్రపంచవ్యాప్తంగా సాంకే తిక రంగంలో పోటీ పడగలుగు తుంది. ప్రాంతీయ విద్యాసంస్థలతో భాగస్వామ్యం చేసి, వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ కేంద్రం నైపుణ్య అభివృద్ధికి దోహదపడుతుంది. చిన్న మధ్య తరహా ఐటీ సంస్థలు అదనంగా, స్థానిక అంకుర సంస్థలు కూడా కృత్రిమ మేధస్సు సేవలను ఉపయోగించి తమ వ్యాపారాలను విస్తరించుకోవచ్చు. కృత్రిమ మేధస్సు కేంద్రం ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాంకేతిక పరిజ్ఞాన రంగంలో ముందంజ వేసి, దేశ ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖపట్నం క్షేత్రంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో సృష్టించే ఉద్యోగాలు, నైపుణ్యాల అభివృద్ధి రాష్ట్ర యువతకు సుదీర్ఘ ప్రయోజనాలు కలిగిస్తాయి. సముద్ర తీర నగరం కావడంతో విశాఖ ప్రత్యేకతను సంతరించుకుంది. కేంద్ర రాష్ట్ర విధానాల వల్ల ఇప్పటికే ప్రముఖ దిగ్గజ సంస్థలు విశాఖను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్నారు. పర్యావరణహిత ఆధారంగా రూపొం దిన ఈ కేంద్రం పర్యావరణ పరిరక్షణకు కూడా ముఖ్య భాగస్వామ్యం అవుతుంది. దేశం అంతటా డిజిటల్ వృద్ధిని ప్రేరేపించడంతోపాటు, విశాఖను ప్రపంచ కృత్రిమ మేధస్సు మ్యాప్‌లో కీలక కేంద్రంగా నిలబెట్టడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. మొత్తం మీద, విశాఖలో ఏర్పడనున్న ఈ కృత్రిమ మేధస్సు కేంద్రం రాష్ట్ర యువతకు నైపుణ్య వికాసానికి వేదికగా నిలవడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తును కొత్త తీరాలకు తీసుకెళ్తుంది.

# అసమాన కలం యోధుడు

పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికించిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్దత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండితనాన్ని ప్రదర్శించాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామాన్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం. ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి, ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుంది షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా



ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచు కున్నాడు. చిత్తశుద్ధి, అంకితభావం, నిబద్దత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించడానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది. బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు. ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించే వాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు. కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ద పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు. 1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధ రాత్రి బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన వార్తలు రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగస్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో ఆయన ఖననం జరిగింది.

## అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

అక్టోబర్ 19, 1952లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర డిమాండ్‌తో పొట్టి శ్రీరాములు మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన దినం. 50రోజుల నిరహార దీక్ష తరువాత, మద్రాసును వదులుకొంటే ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం సాధ్యపడు తుందని ప్రధాని నెహ్రూ ప్రకటించినా, పొట్టి శ్రీరాములు అందుకు అంగీకరించ కుండా తన నిరాహార దీక్షను కొనసాగించి డిసెంబర్ 15వ తేదీన ఆత్మార్పణ చేసుకొన్న నేపథ్యం. అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది. మద్రాసు ప్రెసిడెన్సీలో 40 శాతం జనసంఖ్య, 58 శాతం రాష్ట్ర విస్తీర్ణం తెలుగు వారిదే. రాష్ట్ర రాజకీయాలలో తమకు పలుకుబడి లేదని, తమిళుల చేత అవహేళనకు గురౌతున్నామన్న భావన తెలుగు వారిలో మెదలైంది. 1911 లో ఆనాటి వార్తా పత్రికల వ్యాసాల ద్వారా, సంపాదకీయం ద్వారా తెలుగు ప్రజలలో ప్రత్యేక రాష్ట్ర వాంఛ మొదలైంది. 1911 చివరి నాటికి ప్రత్యేక రాష్ట్ర చర్చ ఊపందుకుంది. తెలుగు మాట్లాడే ప్రజలందరూ ఒకే రాష్ట్రంగా ఏర్పడాలనే అభిప్రాయాలు ఆంధ్రరాష్ట్ర ఉద్యమం ప్రారంభమైనప్పటి నుండి వినబడు తుండేది. హైదరాబాద్ సంస్థానం విమోచన తర్వాత సమైక్య తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు అవకాశాలు పెరిగాయి. 1949 లో అయ్యదేవర కాళేశ్వరరావు విశాలాంధ్ర మహాసభ ఏర్పాటు చేశారు. 1951 లో కూడా కాంగ్రెస్ అఖిల భారత సమావేశాలలో ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు విశాలాం ధ్ర విషయాన్ని ప్రస్తావించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఈ నేపథ్యంలోనే శ్రీరాములు లక్ష్య సాధన కోసం ఆమరణ దీక్ష ప్రారంభించా లని నిర్ణయించారు. "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చా లంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడు తోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది". తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు.

# ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయులకు మిఠాయిలు, టపాసులు పంపిణీచేసిన జనసేన నాయకులు

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):

దీపావళి పండుగను పురస్కరించుకుని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి క్రిష్ణ ఆదేశాలతో సిద్దవటం మండలంలో పనిచేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయ సోదరులకు జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య ఆదివారం ఉప్పరపల్లె లోని జనసేన కార్యాలయం ఆవరణలో మిఠాయిలు టపాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ నిరంతరం వార్తల సేకరణతో శ్రమిస్తూ ప్రజలకు, అధికారులకు, నాయకులకు వారధిలా పనిచేస్తూ ఎప్పటికప్పుడు నిజాలను నిగ్గుతేలుస్తూ వార్తల రూపంలో ప్రజలకు, పాలకులకు, సమస్యలను అందచేస్తున్న విలేఖరులు కూటమి ప్రభుత్వంలో ఈ దీపావళి సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో మా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా మా నాయకుడు రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి క్రిష్ణ గారి ఆదేశానుసారం ఈరోజు సిద్దవటం మండలంలోని పాత్రికేయ మిత్రులకు స్వీట్లు,



టపాసుల కిట్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవ్వారు రవిశంకర్, శివాజీ, పలువురు ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గౌసేపాక్ జెండా ఉరుసు ఉత్సవాలు.

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):




మండల పరిధిలోని ఎగువపేట జెండా మా వీధిలో వెలసిన గౌసేపాకు దర్గాలో ఆదివారం పురుష ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉరుసు ఉత్సవాలకు గ్రామంలోని ముస్లిం మైనార్టీ భక్తులు అందరూ కలిసి గ్రామంలోని పురవీధులలో జెండా ఊరేగింపు, చాందిని ఊరేగింపు మేళ్ల వాయిద్యాలతో గ్రామంలో ఊరేగింపుగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గౌస్ బాషా, గౌస్మహిద్దీన్, ఖాదర్ బాషా, ఆరిఫ్, జాఫర్, కరీముల్లా, మస్తాన్, సలీం, హైదర్ మరికొందరు పాల్గొన్నారు.

## ఇల్లు కూల్చకుండా ఉండటానికి గల కారణాలేమి

బ్రహ్మంగారిమఠం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలో మైదుకూరు నుండి పోరుమామిళ్ల వరకు ఎన్ హెచ్ హైవేలో జరుగుతున్న పనులలో అవకతవకలు జరుగుతున్నాయని అక్కడి ప్రజలు తెలియజేస్తున్నారు. మల్లేపల్లి పంచాయతీలోని మల్లెపల్లె మరియు లింగాల దిన్నె పల్లె గ్రామంలో వైసీపీ నాయకులు ఇళ్లను కోల్చకుండా టిడిపి నాయకులు ఇల్లు మాత్రమే కూల్చారని అక్కడ టిడిపి నాయకులు మరియు ప్రజలు తెలియజేస్తున్నారు.. హైవే అధికారుల నిర్లక్ష్యమా కాంట్రాక్టర్ల యొక్క లావాదేవీల కోసం అక్కడి అధికారులు నిర్లక్ష్యం వహించే వారిపై కఠినమైన చర్యలు తీసుకొని అందరితో పాటు సమానంగా కూల్చి వేయాలని తెలియజేస్తున్నాము.

## కాకర్స్ అంగళ్లను పరిశీలించిన ఎస్ఐ సత్యనారాయణ

బద్వేల్ నియోజకవర్గం, శివారెడ్డి(శుభోదయం న్యూస్):



బద్వేల్ నియోజకవర్గం క్రాకర్స్ అంగళ్లను ఎటువంటి అవాంఛనీయాలు జరగకుండా దీపావళి పండుగ జరుపుకోవాలని ఎస్ఐ సత్యనారాయణ షాపు వాళ్లకి సూచనలు ఇవ్వడం జరిగింది..

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ నాగార్జున రెడ్డి గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దీప కాంతులతో శోభాయమనంగా సంప్రదాయ బద్ధంగా నిర్వహించుకునే పండుగ దీపావళి తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకునే ప్రతి పండుగకి ఒక పరమార్థం ఉంటుంది మనకు జీవనశైలిని నేర్పుతుంది చీకటిపై వెలుగు చెడుపై మంచి విజయానికి నిదర్శనమే ఈ దీపావళి పండుగ యావత్ భారత దేశంలో మరియు విదేశాల్లో ఉన్న మన భారతీయులు ఘనంగా జరుపుకునే పండుగ దీపావళి అని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలనిఆయన అన్నారు.

## మహంకాళి రామ్మోహన్ రావు, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

జంగారెడ్డిగూడెం, (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం లో తెలుగుదేశం పార్టీ నాయకులు మహంకాళి రామ్మోహన్ రావు, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కూటమీ నాయకులు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్ కుమార్, సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, అల్లురీ రామకృష్ణ,తాతాజీ, తారకం, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్షాపరుల అన్నదానానికై 20 వేల రూపాయలు విరాళం ఇచ్చిన కానాల మల్లికార్జునరెడ్డి

బ్రహ్మంగారిమఠం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):

బ్రహ్మంగారిమఠం మండలం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు,పారిశ్రామికవేత్త అయినటువంటి కానాల మల్లికార్జునరెడ్డి అయ్యప్ప దీక్ష చేపట్టబోయే స్వాముల అన్నదానానికై(భిక్ష )20 వేల రూపాయలను వితరణగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతు సహాయంగా కొత్తూరు గ్రామానికి చెందిన గురుస్వామి అయినటువంటి ఆకుల శివకుమార స్వామి తన వద్దకు వచ్చి త్వరలో అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టబోయే స్వాములకు తమ వంతు సహాయం అందించాలని కోరగా,20 వేల రూపాయలకు సరిపడు వంట(ఆహార) వస్తువులను అందించినట్లు ఆయన వివరించారు.ఇదే కాకుండా మఠం మండలంలో చదువుకున్న నిరుద్యోగులకు ఏదో ఒక ఉపాధి హామీ చూపించాలన్నదే నా తాపత్రమన్నారు.అలాగే తన వంతు ఏదైనా సహాయము కావాలని స్థానికులు కడు బీదవారు గాని వచ్చినచో తన శక్తి కొద్దీ ఆర్థిక సహాయము గాని రాజకీయ సహాయము గానీ చేయుదునని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.గత రెండు నెలల క్రితం శ్రీ ఈశ్వరి మాత గుడి పునః నిర్మాణానికై తనవంతుగా 10 లక్షల రూపాయలను అందించానని తెలిపారు.అయితే ఆ గుడి నిర్మాణానికై తాను మొదటి వ్యక్తిగా బోనీ చేయడం వల్ల,మిగిలిన అమౌంట్ కూడా అతి త్వరలోనే ఈశ్వరిదేవి మఠం వారికి జమ అయిన విషయం నేను గత వారం క్రితం పేపర్లో,సోషల్ మీడియాలో రావడం చూసి చాలా



సంతోషపడ్డానన్నారు. అమ్మవారికి నేను కూడా ఒక భక్తుడి మాదిరే అమ్మ గుడికి అందించానే తప్ప అది నా గొప్పతనం కాదని ఆయన అన్నారు.ఇదే కాకుండా మండలంలోని ప్రజలందరికీ సేవ చేయాలనే దృక్పథంతో ఉన్నట్లు ఆయన తెలియజేశారు.

# నోబెల్ టీచర్స్ అసోసియేషన్ కార్యదర్శి శివశంకర్ కి సన్మానం

తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):

తనకల్లు మండల కేంద్రానికి చెందిన నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి. శివశంకర్ కు ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లాలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు కార్యదర్శులు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఉపాధ్యాయులు అనంతపురం ఎన్జీవో హోం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వ



ఉద్యోగులందరికీ కూటమి ప్రభుత్వం అందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులను సద్విని చేసుకోండి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):




విద్యార్థినులకు 15 రోజులపాటు సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏలక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ఈ క కంపెనీవారు విద్యార్థినుల కు వివిధ అంశాలపై తర్ఫీదుని ఇచ్చి వారికి సర్టిఫికెట్ మంజూరు చేయడమే కాకుండా ప్రతిభ కలిగిన విద్యార్థినులకు ఉద్యోగ అవకాశాలను కూడా వీరు కల్పించనున్నారు దీనివల్ల ఎంతో మంది విద్యార్థినులకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో దాదాపు 100కు పైగా విద్యార్థినులు పాల్గొన్నారు. ఇలాంటి విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాన్ని తమ కళాశాలలో నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిన ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ శ్రీమతి వాణిశ్రీని మరియు వైస్ ప్రిన్సిపల్ శ్రీ రవి శంకర్ శర్మని అభినందించారు. విద్యార్థుల శ్రేయస్సు పరమావధిగా మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తామని ఉమెన్ ఎంపవర్మెంటల్ కోఆర్డినేటర్ వాణిశ్రీ మరియు వైస్ ప్రిన్సిపల్ శ్రీ రవి శంకర్ శర్మ అన్నారు. కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వారిని అభినందించారు.

## నూతన వస్త్రాలను పంపిణీ చేసిన విజయ ప్రసాద్ యాదవ్

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



మండల పరిధిలోని మద్దికేర గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ నిర్వాహకులు విజయ్ యాదవ్ ప్రసాద్ తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న 12 మంది సిబ్బందికి దీపావళి పండుగ పురస్కరించుకొని నూతన వస్త్రాలను పంపిణీ చేశారు దీంతోపాటు స్వామివారి చిత్రపటాలను పంపిణీ చేశారు

## పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నకూటమి ప్రభుత్వం బి సురేష్

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):



కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పుడు నుంచి పత్రికా స్వేచ్ఛను తీవ్ర ఆటంకం కల్పిస్తున్నదని సాక్షి పత్రిక మీడియా మీద పోలీసుల ద్వారా తీవ్ర వేధింపులకు గురి చేయడం జరుగుతున్నది. మొలకల చెరువు ఇబ్రహీంపట్నం కల్తీ మద్యం బెల్టు షాపు గురించిసాక్షి పత్రికలలో రోజు కథనాలు రావడంతో కూటమి ప్రభుత్వం జీర్ణించుకోలేక పోలీసుల ద్వారసాక్షి కార్యాలయాల మీద తనిఖీలు చేయిస్తూ వేధిస్తూ సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇతర జర్నలిస్టుల పైన అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తు న్నాము. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పోలీస్ శాఖను ఉపయోగించుకుంటూ రాజ్యాంగాన్ని ఉల్లంఘించి భావ ప్రకటన స్వేచ్ఛ అడ్డుకుంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ నియంతృత్వ పరిపాలనను కొనసాగించడం జరుగుతున్నది. అభివృద్ధి ,సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ కంపెనీలకు రాజధాని నిర్మాణం గురించి తప్ప మరే విషయాలు రాష్ట్ర ప్రభుత్వం చర్చించడం లేదు.ప్రభుత్వ వైఫల్యాలను సాక్షి పత్రిక ఎత్తిచూపుతూ ఉండడంతో వాటిని కూటమి ప్రభుత్వం స్వీకరించి సరిదిద్దుకొని ప్రజలకు మంచి పరిపాలన అందించే విధంగా ఉండాలి కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహంకారంతో ప్రభుత్వ విధానాలను ఎత్తి చూపిన వారిని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని కూటమి ప్రభుత్వం తీవ్ర వేధింపులు గురి చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ జైలకు పంపించడం జరుగుతున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన విధానాలను మానుకో కుంటే పెద్ద ఎత్తున ప్రజలే బుద్ధి చెప్పే పరిస్థితి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.

## సాధారణ సర్వ సభ్య సమావేశ నోటీసు జారీ

**తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):**

ఈనెల 23న సాధారణ సరసభ్య సమావేశం ఎంపీపీ కౌసల్య అధ్యక్షతన ఉంటుందని ఎంపీడీవో రామా నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకారం అన్ని శాఖల వారికి నోటీసులు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయం, పశు పోషణ, మైనర్ ఇరిగేషన్, అంగన్వాడి మొదలైన అన్ని శాఖలపై సమీక్ష ఉంటుందని అందువలన అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని, మరియు ప్రజా ప్రతినిధులు అందరూ హాజరు కావాలని ఆయన ఆయా శాఖల అధికారులకు నోటీసులు జారీ చేశారు.

## ముస్లిం సమైక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గా అజాద్

**ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్(శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా**



రాష్ట్ర ముస్లిం సమైక్య వేదిక ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్ అజాద్ నియమితులయ్యారు.ఆదివారం మంగళగిరి ఈద్గా షాది ఖానా లో జరిగిన రాష్ట్ర ముస్లిం సమైక్య ముస్లిం వేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ముస్లిం సమైక్య వేదిక అధ్యక్షుడు సయ్యద్ సలా ఉద్దీన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ప్రధాన కార్యదదర్శి గా నియమితులైన అజాద్ మాట్లాడుతూ జిల్లాలో ముస్లిం సమైక్య వేదిక గా ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి హక్కుల కోసం కృషి చేస్తాం అని, ముస్లిం మైనార్టీల సమస్యల పై సమైక్య వేదిక గా పోరాడతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్ పాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ,ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర నాయకులు సర్దార్,మసిఉల్లా,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సమైక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గా అజాద్

**ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు జిల్లా రాష్ట్ర ముస్లిం సమైక్య వేదిక ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్ అజాద్ నియమితులయ్యారు.ఆదివారం మంగళగిరి ఈద్గా షాది ఖానా లో జరిగిన రాష్ట్ర ముస్లిం సమైక్య ముస్లిం వేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ముస్లిం సమైక్య వేదిక అధ్యక్షుడు సయ్యద్ సలా ఉద్దీన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ప్రధాన కార్యదదర్శి గా నియమితులైన అజాద్ మాట్లాడుతూ జిల్లాలో ముస్లిం సమైక్య వేదిక గా ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి హక్కుల కోసం కృషి చేస్తాం అని, ముస్లిం మైనార్టీల సమస్యల పై సమైక్య వేదిక గా పోరాడతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్ పాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ,ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర నాయకులు సర్దార్,మసిఉల్లా,తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ఏలూరు జిల్లా, ప్రతినిధి-ప్రసాద్(శుభోదయం న్యూస్):**



ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. దీపావళి పండుగ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ, నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండగ దీపావళి అని, దుష్టశక్తులపై దైవశక్తి, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అన్నారు. గత ఏడాది దీపావళి ముందు అన్నా క్యాంటీన్ల ప్రారంభం, పెన్షన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, దీపం పథకం వంటి హామీలు అమలు చేసి ప్రజల ఇళ్లల్లో వెలుగులు నింపిన చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం, ఈ ఏడాది తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు పథకం, మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాలు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం వంటి పథకాల అమలుతో ప్రజలంతా ఈ దీపావళి మరింత ఆనందంతో జరుపునే విధంగా చేసిందన్నారు. అంతేకాకుండా పోలవరం నిర్వాసితులకు 1,100 కోట్లు చెల్లించడం ద్వారా గిరిజన కుటుంబాల్లో కూడా దీపావళి పండుగ కళ వచ్చింది. గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ మన రాష్ట్రానికి రావడంతో భవిష్యత్తుపై యువతలో నమ్మకం పెరిగింది. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు వెళుతూ అందరి జీవితాల్లో సంతోషాలు నింపేందుకు ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలవాలని కోరుతూ ఈ దీపావళి అందరి ఇళ్లల్లో మరిన్ని వెలుగులు నింపాలని ఆశిస్తున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వీలైనంతవరకూ పర్యావరణానికి హాని లేకుండా, తగిన జాగ్రత్తలు తీసుకొని, ముఖ్యంగా చిన్న పిల్లలు ఉన్న చోట మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తూ, ప్రజలందరూ దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎంపీ తన ప్రకటనలో పేర్కొన్నారు

# సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ అవగాహనలో భాగంగా బైక్ ర్యాలీ లో పాల్గొన్న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి





**ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):**

ఏలూరు జిల్లా నూజివీడులో జీఎస్టీ సంస్కరణలు కారణంగా మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ' కార్యక్రమంలో భాగంగా ఆదివారం నూజివీడు పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో పెద్ద ఎత్తున జరిగిన బైక్ ర్యాలీ లో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా బైక్ ని నడుపుతూ ప్రజలను మరింత ఉత్సాహ పరిచారు. బైక్ ర్యాలీ నూజివీడు జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి టర్నింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున సాగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ్యలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రజలకు మేలు జరిగేలా, ప్రజల జీవనవిధానం మెరుగుపడి, ఆర్థికంగా అభివృద్ధితో సంతోషంగా ఉండాలన్నది ఆశయంతో జీఎస్టీ స్లాబులను గణనీయంగా తగ్గించాయన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలలో నష్టం వచ్చినప్పటికీ, ప్రజలలో కొనుగోలు శక్తి ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణల కనరణంగా మనం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులైనా పాలు నుండి వాహనాలు, రైతులు సాగుకు వినియోగించే వస్తువులు, ట్రాక్టర్లు వంటి యంత్ర పరికరాలు, భారీ వాహనాలు లక్షల రూపాయలలో తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ముడిసరుకులు ధరలు తగ్గి, వస్తువులు తయారీ తగ్గడంతో మన దేశ ఉత్పత్తులు తక్కువధరలకే నాణ్యమైన వస్తువులు లభించడంతో ప్రపంచ స్థాయిలో మన ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరిగి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత పెరుగుతాయన్నారు. ఔషదాలపై 5 శాతానికి జీఎస్టీ తగ్గించడం, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు వాడే ఔషదాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడంతో వాటిని వినియోగించేవారి ఎంతో స్వాంతన కలుగుతుందన్నారు. అంతేకాక జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాల ప్రీమియంలపై జీఎస్టీ ని పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. వీటిని ప్రజలందరూ పూర్తిగా తెలుసుకునేలా, జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందేలా, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వాటిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై జిల్లాలోని 7 లక్షల కుటుంబాలకు ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ను ప్రజలందరూ సద్వినియోగం చేస్తుకుంటున్నారని, నెలరోజుల్లోనే షుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా అమ్మకాలు పెరిగాయన్నారు. పాత జీఎస్టీ ధరలకు వస్తువులను అమ్మే వారిని ప్రజలు ప్రశ్నించాలని, వారిపై ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు, జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలన్న లక్ష్యంతో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీఎస్టీ సంస్కరణలతో అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గడంతోపాటు ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎం. శ్రీహరి, నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, ఫ్లోర్ లీడర్ సిహెచ్. దుర్గ ప్రసాద్, నియోజకవర్గంలోని మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, టిడిపి పార్టీ నూజివీడు పట్టణ అధ్యక్షులు జగదీశ్, ప్రముఖులు వాసు, ప్రభు, ఆది, ఇళయరాజా, ప్రసాద్, వేణు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'కెఆర్ పురం' ఐటీడీఏ కు జాతీయ అవార్డు. అభినందనలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):**

గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో ఐటీడీఏది కీలక పాత్ర. జాతీయ గుర్తింపు వచ్చే విధంగా పనిచేసిన ఉద్యోగులు అందరికీ అభినందనలు. ఐటీడీఏ చైర్మన్ (కలెక్టర్)కు, పీఓ కు ఎంపీ లేఖ. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని ' కెఆర్ పురం' ఐటీడీఏ రాష్ట్రంలోనే ఉత్తమ ఐటీడీఏగా "ప్రధాన మంత్రి జన్ మన్ ఆది కర్మయోగి అభయాన్" అవార్డు అందుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతూ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె రాములు నాయక్ కు, ఐటీడీఏ చైర్మన్‌గా ఉన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి ఎంపీ లేఖ రాశారు. ప్రభుత్వ పథకాల విజయవంతానికి కృషి చేయటం, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు, గ్రామసభలు పెట్టి ప్రజల సమక్షంలోనే సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం వంటి పనుల్లో ఐటిడిఏ అధికారులు కనబరుస్తున్న ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం సంతోషం కలిగించిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర పురోగతికి అర్థం ఉంటుందని టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చెప్పిన విషయాన్ని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 2000 సంవత్సరంలో జీవో 3 తీసుకువచ్చి గిరిజనులలో మనోధైర్యాన్ని నింపిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. గిరిజన ఆవాసాలు కూడా మైదాన ప్రాంతాలతో అనుసంధానమై ప్రగతికి బాటలు వేయాలని, అందులో భాగంగానే గిరిజన యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక స్వావలంబన ?కల్పించాలనే లక్ష్యంతోనే వెనుకబడ్డ గిరిజన ప్రాంతమైన జీలుగుమిల్లి వద్ద నేవీ ఆయుధ డిపో ఏర్పాటుకు తాను కృషి చేశానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో ఐటీడీఏ అధికారులది కీలక పాత్ర అని, అభివృద్ధి, సంక్షేమం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలపై గిరిజన ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐటీడీఏ అధికారులు మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపి కోరారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎక్కడ ఏ సమస్య ఉన్నా అధికారులు తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరించడానికి ఎంపీగా తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఉత్తమ ఐటీడీఏ గా "ప్రధానమంత్రి జన్ మన్ ఆది కర్మయోగి అభయాన్" అవార్డు రావడానికి కారణమైన ఐటీడీఏ చైర్మన్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి గారికి, ప్రాజెక్టు అధికారితో పాటు డివిజన్, మండల అధికారులు, ట్రైనర్స్, గ్రామస్థాయిలో పనిచేసిన ఇతర ఉద్యోగులు అందరికీ మరోసారి అభినందనలు చెబుతున్నారన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో పనిచేసి గిరిజన



జీవితాల్లో వెలుగులు నింపేందుకు మరింత కృషి పని చేయాలని కోరుకుంటున్నానని చెబుతూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

# ఆడమిల్లి గ్రామ సర్పంచ్ కేశవరావు ప్రజలకు అధికారులకు దీపావళి శుభాకాంక్షలు

**కామవరపుకోట మండలం, (శుభోదయం న్యూస్):**

ఆడమిల్లి గ్రామ సర్పంచ్ కేశవరావు,మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకుంటారు. ఈ పండుగా ముందు రోజు నరకాసురుడిని శ్రీ కృష్ణుడు వధించిన రోజును నరక చతుర్దశిగా పిలవబడుతుందని,చాలా మంది హిందువులు ఈ పండుగను సంపద మరియు శ్రేయస్సు యొక్క దేవత మరియు విష్ణువు భార్య అయిన లక్ష్మి దేవితో కొలుస్తారు. తెలుగు ప్రజలందరికీ అధికారులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాము. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారని,ఈ రాష్ట్రానికి పట్టిన చీడ, జగనాసుర వధ జరిగి నేటికీ 16 నెలల్లో కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్, శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసి ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నారని అన్నారు.. జగన్ తమను ఓడించారనే అక్కసుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించి అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారన్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలని, ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని అన్నారు.. ముఖ్యంగా ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుని దీపావళిని పర్యావరణహితంగా కుటుంబ సమేతంగా చేసుకోవాలని సర్పంచ్ కేశవరావు తెలియచేశారు.



## నత్తనడకన కొరటా- చనాఖ బ్యారేజ్

**ఇంకా పూర్తి కాని డిస్ట్రిబ్యూటరీలు**

**తొమ్మిదేళ్లుగా సా..గుతున్న పనులు**

**పాలకుల తీరుపై సర్వత్రా విమర్శలు**




**సాత్నాల:** ఆదిలాబాద్ జిల్లాలో దిగువ పెన్‌గంగపై నిర్మిస్తున్న కొరటా%-% చనాఖ బ్యారేజ్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. 2016లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరంభించిన ఈ ప్రాజెక్టు మూడేళ్లలోనే పూర్తి కావాల్సి ఉంది. తొమ్మిదేళ్లవుతున్నా ఇప్పటికీ అందుబాటులోకి రాకపోవడం గమనార్హం. బ్యారేజ్ పూర్తయినా ఇంకా కాలువల పనులు మాత్రం పూర్తి కాలేదు. పెన్‌గంగ పరీవాహక ప్రాంతాల్లో వృథా అవుతున్న వరద నీటిని నిల్వ చేసి రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు రాజకీయ హామీలకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పాలకుల నిర్లక్ష్యం, సాంకేతిక లోపాలు, అసంపూర్తి కాలువల కారణంగా జాప్యం అవుతున్నట్లు తెలుస్తోంది. ఎన్‌గంగ పరీవాహక ప్రాంతాల్లో వరద ప్రవాహంతో వృథాగా పోతున్న నీటిని ఒడిసిపట్టి రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో ఈ బ్యారేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు రూ.1200 కోట్లు ఖర్చయినట్లు అధికారులు చెబుతున్నారు. మరో రూ.800 కోట్లు అవసరం ఉందని పేర్కొంటున్నారు. ఇందులో భూసేకరణ, డిస్ట్రిబ్యూటరీలు, పంప్‌హౌస్ నిర్మాణాలకు నిధులు అవసరం ఉంటాయని అంటున్నారు. ప్రధాన కాలువల నిర్మాణం పూర్తయినప్పటికీ డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. పిప్పల్‌కోటి నుంచి భీంపూర్ వరకు 14 గ్రామాల్లో, హత్తిఘాట్ నుంచి బేల వరకు కాలువల నిర్మాణానికి సైతం భూ సేకరణ చేపట్టాల్సి ఉంది. ఇందుకు గాను రైతులకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని చెబుతున్నారు. కాగా కొన్నేళ్లుగా ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయినట్లు పేర్కొంటున్నా రు. ఇప్పటికై నా ప్రభుత్వం స్పందించి పనులు త్వరి తగతిన పూర్తిచేసి బ్యారేజ్‌ను అందుబాటులోకి తీ సుకురావాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

## పంటలకు మద్దతు ధర కల్పించాలి : నాగేశ్వరరావు




**కారేపల్లి :** రైతులకు మద్దతు ధర అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం బృందాలు ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించాయి. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబారి పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పోలాలు చీడపీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు సీపీఐ(ఎం) నేతలకు వివరించారు. అధిక వర్షాలతో పెసర పంట చేతికి రాకుండా పోయిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ పరిస్ధితి సరిగా లేక పంటలు రక్షించుకోవటానికి రైతులు అవస్థలు పడ్డారన్నారు. యూరియా కొరతతో రైతుకు పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిందన్నారు. రైతుకు గిట్టుబాటు కావాలంటే పత్తి కొనుగోలు సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లిలో వెంటనే సీసీఐ కేంద్రాన్ని తెరిచి మద్దతు ధర రూ.7710తో కొనుగోళ్లు ప్రారంభించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పోతర్ల నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బొజెడ్ల గోవిందరావు, వల్లపు లింగయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



INDIA NON JUDICIAL

Government of Andhra Pradesh

IN-AP30104715082725X

e-Stamp

| | |
|---|---|
| Certificate No. | : IN-AP30104715082725X |
| Certificate Issued Date | : 07-Oct-2025 03:49 PM |
| Account Reference | : NEWIMPACC (SV)/ ap18007204/ AP-NTR/ AP-VJW/apsairamu |
| DDO Code | : 27002308001 O/o IG R |
| Unique Doc. Reference | : SUBIN-APAP1800720444537052490370X |
| Purchased by | : PRATTHI SITARAMAIAH SON OF GOPAVARAM |
| Description of Document | : Article 0 Not Mentioned |
| Property Description | : Not Applicable |
| Consideration Price (Rs.) | : 0 (Zero) |
| First Party | : PRATTHI SITARAMAIAH |
| Second Party | : SON OF SRIRAMAMURTHY |
| Paid By (For Whom) | : PRATTHI SITARAMAIAH |
| Stamp Duty Amount(Rs.) | : 10 (Ten only) |

My Notary Commission is valid from 05-10-2021 to 05-10-2026

Please write or type below this line

అఫిడవిట్

ఏలూరుజిల్లా, ముసునూరు మండలం, గోపవరం గ్రామ కాపురస్థులు ప్రత్తి శ్రీరామమూర్తి గారి కుమారుడు ప్రత్తి సీతారామయ్య అనే రాంబాబు గారు హిందూ, వయస్సు 68 సం.లు అను నేను ఈ క్రింది విషయములు యదార్ధములని ప్రమాణము మీద మీకు తెలియ జేయుచున్నాను.

నేను గోపవరం గ్రామములో గల గోపవరం PACS నందు FIXED DIPOSIT ను కలిగి యున్నాను. సదరు FIXED DIPOSIT నేను ది.07-06-2023 వ తేదీన రూ 10,000,00/- చేసి యున్నాను. సంబంధిత బ్యాంక్ వారు నాకు FIXED DIPOSIT BOND ఇచ్చి యున్నారు. నా యొక్క సెంటర్ . FDRNO.0009/5 గల FIXED DIPOSIT BOND పోయినది. సదరు విషయం గమనించి యుండ లేదు. FIXED DIPOSIT BOND నేను ఏ బ్యాంకు నందు ఋణము కొరకు నేను పెట్టి ఉండలేదని. ఉద్దేశపూర్వకంగా నేను కావాలని చేసిన పని కాదనియు పొరపాటున జరిగినదని యూ ప్రమాణ పూర్వకంగా తెలియపరచు కొనుచు ఈ అఫిడవిట్ సమర్పించు కొనుచున్నాను. అఫిడవిట్ విషయములు యదార్ధములని ప్రమాణం ద్వారా ధృవీకరించు చున్నాను. అట్లు కానీ ఎడల మీరు తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యుడను కాగలనని ధ్రువీకరించుచూ ఈ అఫిడవిట్ ససమర్పించు కొను చున్నాను.

BASAVARAJU RAMAKRISHNA B.A., B.L.

ADVOCATE & NOTARY (G.O.I.)

Flat No. 201, Indupalli Estate,

Near Chinna Gandhi Bomma Center,

NUZVID, Eluru Dist., A.P.

Cell : 9392733847

GG 0020602186

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ గోపి

తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర(శుభోదయం న్యూస్):




తనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొక్కంటి క్రాస్ వద్ద, కొక్కంటి అమడగూరు రోడ్‌పై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు తనకల్లు ఎస్సై గోపి నిర్వహించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ఆ విధంగా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

## తాండూర్‌లో అండర్-14, 17 జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీలు



**తాండూర్ :** మంచిర్యాల జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-14,17 చెస్ బాలురు, బాలికల జిల్లాస్థాయి ఎంపిక పోటీలు ఆదివారం తాండూర్ మండల కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్‌లో నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు, గురుకులాల పాఠశాలలకు చెందిన 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడా కారులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ జోనల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని క్రీడా సమాఖ్య ప్రతినిధి, ఎస్జీఎఫ్ సెక్రటరీ ఎండీ యాకూబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీల కన్వీనర్, పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్, పాఠశాల అకాడమీ డైరెక్టర్ సౌమ్య, ప్రిన్సిపాల్ సరోజిని, పోటీల చెస్ ఆర్బిటర్స్ సమ్మయ్య, ఆకాష్, కార్తీక్, క్రీడల అబ్జర్వర్ పాశం శ్రీనివాస్, నిర్వాహక కార్యదర్శులు బాలకృష్ణ, రాజు, తారకేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజమహమ్మద్, వహీదాబేగం, విశాల, వామన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన యస్ బ్యాంక్ లాభం: రూ. 654 కోట్లు




**ముంబై:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రైవేట్ రంగ యస్ బ్యాంక్ నికర లాభం రూ. 654 కోట్లకు చేరింది. గత క్యూ2లో నమోదైన రూ. 553 కోట్లతో పోలిస్తే 18 శాతం పెరిగింది. ఇక లోన్‌బుక్ 6.4 శాతం వృద్ధి చెందడంతో కీలకమైన నికర వడ్డీ ఆదాయం 0.10 శాతం మెరుగుపడి 4.6 శాతానికి చేరింది. ఇతర ఆదాయం 16.9 శాతం పెరిగి రూ. 1,644 కోట్లుగా నమోదైంది. తాజా స్లిప్పేజీలు అంతక్రితం త్రైమాసికంలో ఉన్న రూ. 1,458 కోట్ల నుంచి రూ. 1,248 కోట్లకు దిగివచ్చాయి. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి పెద్దగా మార్పు లేకుండా 1.6 శాతం స్థాయిలో కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 10 శాతం స్థాయి రుణ వృద్ధి సాధించాలని నిర్దేశించుకున్నట్లు బ్యాంక్ ఎండీ ప్రశాంత్ కుమార్ చెప్పారు. ఇకనుంచి నికర వడ్డీ మార్జిన్లు మరింత మెరుగుపడగలవని ఆయన పేర్కొన్నారు. జపాన్ దిగ్గజం ఎస్ఎంబీసీ 24 శాతం పైగా వాటాను కొనుగోలు చేసినప్పటికీ, తక్షణమే వ్యాపార ప్రణాళికల్లో మార్పులేమీ ఉండబోవని కుమార్ వివరించారు. భవిష్యత్ ప్రణాళికలను నిర్దేశించే వార్షిక సర్వసభ్య సమావేశం యథా ప్రకారంగానే జరుగుతుందని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 80 శాఖలను ప్రారంభించే ప్రణాళికలు ఉన్నట్లు వివరించారు.

## స్కోడా ఒక్టావియా నయా మాడల్ ధర రూ.49.99 లక్షలు



**న్యూఢిల్లీ :** దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను పరిచయం చేసింది స్కోడా ఇండియా. ఒక్టావియా పరిధిని మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను తీసుకొచ్చింది. కేవలం 100 యూనిట్లు మాత్రమే విక్రయించనున్న ఈ కారు ధర రూ.49.99 లక్షలుగా నిర్ణయించింది. రెండు లీటర్ల టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో తయారైన ఈ కారు 6.4 సెకండ్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్నది. గంటకు 250 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది.

## బాణాసంచా దుకాణాలను తనిఖీ చేసిన సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో సొసైటీ గోడౌన్ దగ్గర తాత్కాలిక అనుమతులతో దీపావళి బాణాసంచా దుకాణాలు ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం బాణాసంచా దుకాణాల నిర్వాహకులతో చింతలపూడి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ దీపావళి బాణాసంచా షాపుల నిర్వాహకులు అనుమతుల సందర్భంగా వారికి ఇచ్చినటువంటి నిబంధనలు ఎట్టి పరిస్థితుల్లో తూచా తప్పకుండా పాటించాలని ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఎవరు ఉల్లంఘించరాదని,తెలిపి దుకాణల వద్ద నిబంధనల మేరకు ఏర్పాటు చేసిన నీరు మట్టి, ఫైర్ ఎక్స్టింగేషర్ వంటి వాటిని చెక్ చేశారు షాప్ యజమానులకు తగు సూచనలు ఇచ్చారు

## ఐటీసీకి దూర ప్రాంతం నుండి వస్తున్న లారీ డ్రైవర్ల ఇబ్బందులు

**పినపాక, నియోజకవర్గం రిపోర్టర్-**

ఎం. కృష్ణంరాజు (శుభోదయం న్యూస్):



ఐటీసీ కర్మాగారంలోని..... యజమాన్యం... సెక్యూరిటీ మేనేజర్లు వింత ప్రవర్తన.... కర్మాగారం నుంచి దేశ నలుగుమూలల నుంచి ముడి సరుకుని రవాణా చేసే ఏకైక... పెద్ద కంపెనీ ఐటిసి పరిశ్రమ ఈ కర్మాగారానికి దూర ప్రాంతాల నుంచి డ్రైవర్లు సరుకున రవాణా చేస్తూ ఉంటారు. ఒక క్రమంలో తీసుకువచ్చిన సరుకు రెండు మూడు రోజులు లేదా వారం రోజులు కూడా పడుతుంది. అటువంటి సందర్భంలో సరైన టిఫిను భోజనం వసతి కూడా... ఉండదు. అలాంటి పరిస్థితులలో డ్రైవర్ లు భోజన సమయంలో బయటకు రావడం కొరకు... పలుమార్లు సెక్యూరిటీ సిబ్బందిని కోరగా బయటికి వెళ్ళుటకు ఎటువంటి పర్మిషన్ లేదు అని హెచ్చరించిన సందర్భాల్లో చాలా ఉన్నాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే డ్రైవర్లు చేసేదేమీ లేక పస్తులు ఉండి కడుపు మార్చుకొని గడిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఆయన కూడా తీరు మారకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే డ్రైవర్లను ఇబ్బందికి గురిచేస్తుంది.

## టపాసుల దుకాణాలను పరిశీలించి, పలు సూచనలు ఇచ్చిన ఎస్ఐ గోపి

తనకల్లు, రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్):



తనకల్ మరియు కొక్కంటి క్రాస్ ప్రాంతాలలోని ఫైర్ క్రాకర్స్ దుకాణాలను సందర్శించి, లైసెన్స్ వివరాలు మరియు భద్రతా చర్యలను తనకల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గోపి పరిశీలించారు. తరువాత దుకాణ యజమానులకు ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆయన దుకాణదారులకు తెలియజేశారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా ఫైర్ క్రాకర్స్ కొనుగోలు మరియు వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## 33/11కేవీ విద్యుత్ తీగలు క్రింద టపాసుల దుకాణం నిబంధనలకు తూట్లు

నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు(శుభోదయం న్యూస్):



కనీస నిబంధనలు పాటించని అధికారులు టపాసులు దుకాణానికి అనుమతినిచ్చి న స్థలం ప్రక్కనే ట్రాన్స్ఫార్మర్ దుకాణానికి పై భాగాన 33/11 కేవి విద్యుత్ తీగలు మరియు ప్రక్కన పెట్రోల్ బంకు అయినప్పటికీ నిర్లక్ష్యంగా అనుమతి ఇచ్చి చూసి చూడనటువంటి అధికారులు. టపాసులు దుకానానికి ముందు జాగ్రత్త చర్యలు శూన్యం. ప్రమాదం జరిగితే భారీ స్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉన్నందున జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలను తీసుకొన వలసిందిగా సైదాపురం మండల ప్రజానీకం కోరుకుంటుంది.



## ‘అరి’కి పదో రోజూ అద్భుతమైన రెస్పాన్స్.. థియేటర్‌లో మూవీ చూస్తున్నానని దర్శకుడి పోస్టు

ప్రస్తుతం ఓ సినిమా ఒక వారం ఆడితేనే గొప్ప అని చెప్పుకునేలా మారింది. పెద్ద చిత్రాలు కూడా వీకెండ్ వరకే హవాను చూపిస్తున్నాయి. పాజిటివ్ మౌత్ టాక్ వస్తే గానీ ఓ వారం, రెండు వారాలు చిత్రాలు ఆడటం లేదు. అలాంటిది గత వారం వచ్చిన నాలుగు చిత్రాల్లో ‘అరి’ మూవీ రెండో వారంలోకి కూడా అడుగు పెట్టేసింది. ఏసియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా థియేటర్లోకి వచ్చిన ఈ చిత్రానికి సూపర్ టాక్ వచ్చిన సంగతి తెలిసిందే. మీడియా, సోషల్ మీడియాలో అరి సినిమా మీద పాజిటివ్ టాక్ వచ్చింది. దీంతో మెల్లిగా ఈ మూవీ పికప్ అవుతోందని సమాచారం. అందుకే ఈ చిత్రాన్ని రెండో వారం కూడా కంటిన్యూ చేస్తున్నారు. దీపావళి సందర్భంగా నాలుగు కొత్త చిత్రాలు (మిత్ర మండలి, డ్యూడ్, తెలుసు కదా, కె ర్యాంప్) బరిలోకి దిగాయి. అయినా కూడా అరి ఈ రెండో వారంలో కొనసాగుతోంది. పదో రోజు కూడా అరికి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోందని దర్శకుడు జయ శంకర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పదో రోజు సినిమాని వీక్షిస్తున్నట్టు జయ శంకర్ వేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. అరి కంటెంట్ బేస్డ్ మూవీ కావడంతో రెండో వారం కూడా కొనసాగించాలని మేకర్లు ఫిక్స్ అయ్యారు. అసలు ఈ మూవీ కోసం ఆర్టిస్టులంతా కలిసి ముందుకు వచ్చి ప్రమోట్ చేస్తే నెక్ట్స్ లెవెల్లో ఉండేది. ఆడియెన్స్‌లోకి మరింత ఎక్కువగా వెళ్లే అవకాశం ఉండేది. మరి ఈ రెండో వారంలోనూ అరిని మేకర్లు ప్రమోట్ చేసి ఆడియెన్స్‌లోకి మరింతగా వెళ్తారా? లేదా? అన్నది చూడాలి. ‘పేపర్ బాయ్’ లాంటి ఓ సెన్సిబుల్ లవ్ స్టోరీతో మెప్పించిన జయ శంకర్.. ఇప్పుడు ‘అరి’ అని ఆకట్టుకున్నాడు. ఇంత వరకు రానటువంటి అరిషడ్వర్గాల కాన్సెప్ట్‌ను తీసుకుని మంచి సందేశాన్ని ఇస్తూ అరి చిత్రాన్ని రూపొందించాడు.

## ఆర్యన్- ఎ పర్ఫెక్ట్ క్రైమ్ స్టోరీ.. ట్రైలర్ చూశారా?

తమిళ నటుడు విష్ణు విశాల్ నటిస్తున్న కొత్త చిత్రం ఆర్యన్.. ఎ పర్ఫెక్ట్ క్రైమ్ స్టోరీ అనేది ట్యాగ్‌లైన్. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్ విడుదలైంది. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా దర్శకుడు కె ప్రవీణ్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తుంది. అక్టోబర్ 31న విడుదల కానున్న ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల హక్కులను హీరో నితిన్ తండ్రి, ప్రముఖ పంపిణీదారుడు సుధాకర్‌రెడ్డి పొందారు. ఆర్యన్ సినిమాలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. ప్రముఖ నటుడు, దర్శకుడు సెల్వరాఘవన్ కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. సంగీతం జిబ్రాన్ అందించగా.. విష్ణు విశాల్ స్టూడియోస్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో ఒక సీరియల్ కిల్లర్ కోసం పోలీసులు వేస్తున్న ప్లాన్‌లు ఎలా ఉంటాయో చూపించారు. వాటి నుంచి ఆ కిల్లర్ ఏ విధంగా తప్పించుకుంటున్నాడో చెప్పారు. చాలా ఆసక్తిగా ఆర్యన్ ట్రైలర్ ఉంది.



## ఓటీటీలోకి దృశ్యం డైరెక్టర్ ఫ్లాప్ మూవీ ఆడియెన్స్ రియాక్షన్ ఏంటో మరి?




కొత్తదనంతో కూడిన కథలతో ప్రేక్షకులకు థ్రిల్ అందించడంలో ఎప్పుడూ ముందుండే ఈ డైరెక్టర్ ఇటీవలే సైకలాజికల్ థ్రిల్లర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. Mirage టైటిల్‌తో తెరకెక్కిన ఈ మూవీలో అసిఫ్ అలీ, అపర్ణా బాలమురళి హీరోహీరోయిన్లుగా నటించారు. కాగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో సరిపెట్టుకుంది.
థియేటర్లలో మిస్సయిన వారి కోసం ఇప్పుడు పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం సోనీలివ్‌లో Mirage అందుబాటులో ఉంది. మలయాళం, తెలుగు, హిందీతోపాటు పలు భాషల్లో వీక్షించే వీలు కల్పించారు మేకర్స్. అయితే థియేటర్లలో ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయిన ఈ సినిమా ఓటీటీలో మాత్రం ఇంప్రెస్ చేసే అవకాశాలున్నాయంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మరి ఓటీటీలో ఈ మూవీ మరింత మంది ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందా.. ? అనేది చూడాలి. నాడ్ స్టూడియోస్,, ఈ4 ఎక్స్‌పరిమెంట్స్, సరిగమ సెవెన్ 1 సెవెన్ ప్రొడక్షన్స్, బెడ్‌టైం స్టోరీస్ బ్యానర్లపై ముఖేశ్ ఆర్ మెహతా, జతిన్ ఎం సేతి,, సీవీ సారథి, విక్రమ్ మెహ్రా,, సిద్దార్థ్ ఆనంద్ కుమార్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి విష్ణు శ్యామ్ మ్యూజిక్ అందించాడు.



## దీపావళి సినిమాల పరిస్థితి.. ఏ సినిమా కలెక్షన్స్ ఎంతంటే?

ఈసారి దీపావళి పండగ అక్టోబర్ 20వ తారీఖున వస్తోంది. కానీ బాక్సాఫీస్ వద్ద మాత్రం అప్పుడే పండగ మొదలైంది. తెలుగులో పోటాపోటీగా సినిమాలు రిలీజయ్యాయి. అందులో ఒకటి ఉల్లిగడ్డ బాంబ్‌లా సౌండ్ చేస్తుంటే మరోటి చిచ్చుబుడ్డిలా వెలుగుతోంది. ఒకటైతే మందుగుండు లేని పటాకాలా మిగిలిపోయింది. అవేంటి? వాటి కలెక్షన్స్ ఏంటో చూద్దాం..

**రేసులో లేని మిత్రమండలి**

ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం మిత్రమండలి. అక్టోబర్ 16న రిలీజైన ఈ మూవీ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది అన్న చందంగా మారింది పరిస్థితి! మొదటిరోజే ఈ పటాకా ఎవరికీ నచ్చలేదు. ఇప్పుడిక వేరే సినిమాల ఆప్షన్స్ ఉండటంతో రేసులో చివరి స్థానానికి వెళ్లిపోయింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన మూవీ తెలుసు కదా. ఈ మూవీ అక్టోబర్ 17న విడుదలైంది. కథ బాగున్నా కాస్త ల్యాగ్ అవడంతో మిక్స్‌డ్ టాక్ అందుకుంటోంది.

**స్పీడు మీదున్న డ్యూడ్**

తొలి రోజు ఈ సినిమా రూ.3 కోట్ల మేర వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇది జాక్ కంటే కూడా తక్కువ! అయితే మొదటి రోజు కంటే రెండో రోజు వసూళ్లు కాస్త మెరుగయ్యాయని చెప్తున్నారు. ఇక అక్టోబర్ 17న తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్యూడ్ (%ఙబఴవ వీశీజఱవ%) కూడా రిలీజైంది. ఈ మూవీ సెకండాఫ్‌పై కాస్త అసంతృప్తి ఉన్నప్పటికీ ప్రేక్షకులు ఎగబడి మరీ చూస్తున్నారు. ఈ సినిమా రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.45 కోట్లు రాబట్టిందని అధికారిక ప్రకటన విడుదల చేశారు.

**కె-ర్యాంప్ ఫస్ట్ డే కలెక్షన్స్**

అన్నిటికంటే ఆలస్యంగా (అక్టోబర్ 18న) వచ్చిన మూవీ కె-ర్యాంప్ ఎప్పుడొచ్చామన్నది కాదు, బుల్లెట్టు దిగిందా? లేదా? అంటూ బరిలోకి దిగిన కిరణ్ అబ్బవరం సినిమాకు హిట్ టాక్ వస్తోంది. తొలిరోజు ఈ చిత్రానికి రూ.4.5 కోట్ల కలెక్షన్స్ వచ్చాయని చిత్రయూనిట్ ప్రకటించింది. మరి ఏ సినిమా వసూళ్లు పెరగబోతున్నాయి? దీపావళి హిట్ బొమ్మ ఏదనేది చూడాలి!

## నేషనల్ అవార్డ్ వచ్చినా సరే చెత్తకుండిలో పడేస్తా



నటుడు విశాల్‌కు తమిళ, తెలుగు రాష్ట్రాల్లో అభిమానులు ఉన్నారు. ఈ ఏడాదిలో మదగజరాజ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నారు. ఆపై నటి ధన్సికతో నిశ్చితార్థం కూడా జరిగింది. త్వరలోనే కొత్త జీవితాన్ని ప్రారంభించనున్నారు. ప్రస్తుతం మకుటం చిత్రం కోసం పనిచేస్తున్న విషయం తెలిసిందే. దర్శకుడు రవి అరసుతో పలు విభేదాలు రావడంతో ఈ మూవీని తానే తెరకెక్కిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఆయన ఒక పాడ్‌కాస్ట్‌లో ఇంటర్వ్యూ ఇచ్చారు. అయితే, అవార్డ్స్ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు కోలీవుడ?లో దుమారం అవుతున్నాయి. సినిమా, నటీనటులకు వచ్చే అవార్డ్స్ గురించి విశాలు ఇలా అన్నారు. కోట్ల మంది ప్రజలున్న ఈ దేశంలో కేవలం ఏడెనిమిది మంది కలిసి ఒక జ్యూరీగా ఏర్పడి ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు అంటూ అవార్డుల కోసం ఎలా ఎంపిక చేస్తారని విశాల్ అభిప్రాయపడ్డారు. ఇదంతా నాన్సెన్స్ అంటూనే తనకు జాతీయ పురస్కారం దక్కినా సరే చెత్తబుట్టలోనే పారేస్తానని ఆ ఇంటర్వ్యూలో అన్నారు. అవార్డులను తానంతగా నమ్మనని, అవి పనికిరాని విషయం అంటూ పేర్కొన్నారు. ఇది కేవలం తనకు అవార్డు రాకపోవడం వల్ల చేస్తున్న కామెంట్ కాదన్నారు. ఒకవేళ భవిష్యత్‌లో తనకు అవార్డ్ వచ్చినా సరే ఇదే మాటపై కట్టుబడి ఉంటానన్నారు. నిజమైన గుర్తింపు అనేది ప్రేక్షకుల నుంచి మాత్రమే వస్తుందనే క్లారిటీ తనకు ఉందన్నారు. తాను ఎప్పటికీ అది మాత్రమే నమ్ముతానని విశాల్ చెప్పారు. దీంతో ఆయన చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమా కోసం ఎలాంటి స్టంట్స్ అయినా సరే తానే స్వయంగా చేస్తానని విశాల్ అన్నారు. దీంతో ఇప్పటి వరకు చాలా గాయాలు అయ్యాయి అన్నారు. ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని విశాల్ చెప్పారు. తన సినిమాలకు డూప్ ఉండరని క్లారిటీ ఇచ్చారు. డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు.